


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 302, పేజీలు - 08

మంగళవారం, ఫిబ్రవరి 13, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# అసెంబ్లీలో జల జగడం

## - కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య వాడీ వేడీ వాదనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీలో జల జగడం తీవ్రమైంది. కృష్ణా నదీ జలాలు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై శాసనసభలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాడీ వేడీ వాదనలు సాగాయి. దక్షిణాది తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలకు సంబంధించి అసెంబ్లీలో చర్చ జరుగుతుంటే.. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చర్చలో పాల్గొనకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని విమర్శించారు. శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కరీంనగర్ నుంచి తరిమికొడితే మహబూబ్ నగర్ వాసులు ఎంపీగా గెలిచారని పరోక్షంగా కేసీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'పదేళ్లు జరిగిన పాపాలకు కారణం కేసీఆరే. ఆయన పాపాల భైరవుడు. కృష్ణా జలాల్లో ఎవరు వాటా అమ్ముకున్నారు? ఎవరు విందుకు అవకాశమిచ్చారు. కేసీఆర్ ను సభకు రమ్మనండి. ఎంతసేపు మాట్లాడుతామన్నా మైక్ ఇస్తాం. ఆయన అడిగిన వాటికి సమాధానం చెబుతాం.' అని అన్నారు. సీఎం వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమం గురించి సీఎం రేవంత్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని అన్నారు. ఆయన్ను కొడంగల్ నుంచి తరిమికొడితే మల్కాజిగిరి వచ్చారా.? అని ప్రశ్నించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. హరీష్ వ్యాఖ్యలపై మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, భట్టి, పొన్నం ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. తెలంగాణ నీటి పంపకాలపై అసెంబ్లీలో జరుగుతున్న చర్చ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య యుద్ధంలా మారింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాగునీటి రంగాన్ని నాశనం చేసిందని తెలంగాణ ప్రయోజనాలను కాలరాసిందని అధికార కాంగ్రెస్ సభ్యులు బలంగా వాదించారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆరెంబికి అప్పగించకూడదనే తీర్మానంపై మొదలైన చర్చ మరో మలుపు తిరిగింది. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో పూర్తిగా రాజీపడిపోయిందని తెలంగాణ మంత్రులు విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించే రాయలసీమ ప్రాజెక్టు ప్రారంభం కావడానికి కేసీఆర్ కారణమంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

### రాయలసీమ ప్రాజెక్టు టెండర్లకు సహకరించిన కేసీఆర్

అసెంబ్లీలో సోమవారం (ఫిబ్రవరి 12న) ఉదయం నుంచి తీర్మానంపై జరుగుతున్న చర్చ రాయలసీమ ఎత్తిపోతలపైకి వెళ్లింది. కిందటి ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే తీర్మానం అంటూ పదేళ్లలో ఏం జరిగిందో నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిని సరిచేయడానికి తీర్మానానికి ఆమోదం తెలపాలని కోరారు. దీనిపై మాజీ నీటి పారుదల మంత్రి హరీష్‌రావు సమాధానం ఇస్తుండగా ఉత్తమ్‌తో పాటు మంత్రులు పొన్నం, సుధీర్‌బాబు, కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క పలు సందర్భాల్లో అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మాట్లాడారు. అయితే చర్చ జరుగుతున్న క్రమంలో రాయలసీమ ఎత్తిపోతల పాపం పూర్తిగా కేసీఆర్‌దే అని ఉత్తమ్ కుమార్ అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు రేయింబవళ్లు జరుగుతున్నా అప్పటి తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం టెండర్లు ఖరారవుతున్నా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోగా కావాలనే టెండర్లకు సహకరించిందన్నారు. ఏపీ సీఎం

6లో ▶

# బలపరీక్షలో నెగ్గిన నితీశ్ సర్కార్

## - అసెంబ్లీ నుంచి విపక్షాలు వాకౌట్



**పాట్నా (ప్రశ్న న్యూస్)** బలపరీక్షలో నితీశ్ ప్రభుత్వం విజయం సాధించింది. నితీశ్‌కి మద్దతుగా 129 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీలో మొత్తం 243 నియోజకవర్గాలున్నాయి. ఇందులో 122 వస్తే మ్యాజిక్ ఫిగర్ సాధించినట్టు లెక్క. నితీశ్‌కి 129 మంది మద్దతు రావడం వల్ల విజయం సాధించినట్టు ప్రకటించారు. అయితే ఈ బల పరీక్ష జరిగే ముందు అసెంబ్లీ స్పీకర్‌ని తొలగించే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. స్పీకర్ అవాద్ బిహారీ చౌదురిని తొలగించారు. ఈ స్పీకర్‌ని తొలగించే విషయంలో 125 మంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఓటు వేయగా వ్యతిరేకంగా 112 ఓట్లు వచ్చాయి. ఈ బలపరీక్ష జరిగే

6లో ▶

### నేడు ఢిల్లీ ముట్టడికి

# లక్షలాదిగా రైతులు

## - మూడు రాష్ట్రాల నుంచి భారీ ర్యాలీలతో



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రాజధాని ఢిల్లీని ముట్టడించేందుకు మరోసారి ఉత్తరాది రైతులు సిద్ధమయ్యారు. ఉత్తర్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్ కు చెందిన లక్షలాది మంది రైతులు భారీ ర్యాలీలతో దేశ రాజధాని వైపుకు కదులుతున్నారు. దాదాపు 200 రైతుసంఘాల ఆధ్వర్యంలో వీరంతా

6లో ▶

### తెలంగాణలో

# హుక్కా నిషేధం

## - బిల్లు పాస్ చేసిన రేవంత్ సర్కార్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలకు కేరాఫ్‌గా మారుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం చేసిన అవకతవకల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి ఇటు సంక్షేమం, పాలనలోనూ తన మార్క్ చూపిస్తున్నారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలని కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి ఇప్పటికే పోలీస్ శాఖకు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్, గంజాయి ఇలా ఎలాంటి మత్తు పదార్థాలు రాష్ట్రంలో కనపడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డర్స్ జారీ చేశారు. ఇదే క్రమంలో మరో

6లో ▶

# ఎంపీ ఎలక్షన్ తర్వాత బీఆర్ఎస్ ఖాళీ.?

8లో ▶

### కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి

# అప్పగించడం లేదు

## - జల దోపిడీ అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ ప్రకటన
## - కేసీఆర్ అండతోనే రాయలసీమ ఎత్తిపోతల
## - జగన్‌తో చీకటి ఒప్పందం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కృష్ణా నదీ ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. కృష్ణా నదీ జలాల ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం లేదని జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన వాటా కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో విఫలమైంది. కృష్ణా జలాలు తెలంగాణకు ప్రధాన ఆధారం. ఎట్టి పరిస్థితుల్లోనూ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు. ఉమ్మడి రాష్ట్రం కంటే ప్రత్యేక రాష్ట్రంలోనే ఎక్కువ అన్యాయం జరిగింది. బీఆర్ఎస్ హయాంలో 1200 టీఎంసీలు డైవర్ట్ అయ్యాయి. ఇన్ ఫ్లో తగ్గి డైవర్షన్ పెరిగింది. కృష్ణా జలాలను అదనంగా ఏపీ ప్రభుత్వం తరలిస్తున్నా మౌనంగా ఉన్నారు. పాలమూరు - రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు. 811 టీఎంసీల్లో కేవలం 299

6లో ▶

# జగన్ ఆపరేషన్ అపోజీషన్

## - ట్రాప్‌లో చంద్రబాబు.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. సీఎం జగన్ ఇప్పటికే ఎన్నికల సమరశంఖం పూరించారు. అభ్యర్దుల ఖరారు తుది దశకు చేరింది. టీడీపీ, జనసేన రెండు పార్టీలు జగన్ ఓటమి లక్ష్యంగా ఒక్కటయ్యాయి. బీజేపీ ఈ రెండు పార్టీలతో కలిసి రావటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సమయంలోనే జగన్ అలర్ట్ అయ్యారు. ఢిల్లీ కేంద్రంగా రాజకీయం మొదలు పెట్టారు. ప్రస్తుత పరిణామాలు అన్నీ జగన్ కోరుకున్న విధంగానే జరుగుతున్నాయి. మరి నెక్ట్స్ ఏం జరగబోతోంది.

### మారుతున్న లెక్కలు

ఏపీలో కొత్త రాజకీయం తెర మీదకు వచ్చింది. ఢిల్లీ కేంద్రంగా ఏపీలో పొత్తుల చర్చలు మొదలయ్యాయి. 2014 రాజకీయ పొత్తులు ఖాయంగా కనిపిస్తున్నాయి. కానీ, దీని వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. చంద్రబాబు ఢిల్లీలో అమిత్ షాతో పొత్తుల పైన చర్చలు చేసారు. ఎన్డీఏలో చేరేందుకు చంద్రబాబు అంగీకారం తెలిపారు. అంతే, మరుసటి రోజు సీఎం జగన్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ప్రధాని మోదీతో జగన్ సదీర్ఘ భేటీ నిర్వహించారు. ఇటు చంద్రబాబును పొత్తుకు ఆహ్వానించి..అటు జగన్ తో మంతనాలతో టీడీపీ క్యాంపులో ఆయోమయం నెలకొంది. బీజేపీతో ఓట్ల పరంగా టీడీపీకి ప్రయోజనం లేకపోయినా..జగన్ పైన ఎలక్షన్ చేయాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీ మద్దతు అవసరమనేది చంద్రబాబు ఆలోచన.

### ఢిల్లీ రాజకీయం

ఇక్కడే చంద్రబాబు బలహీనతలను బీజేపీ గుర్తించింది. అటు జగన్ వేగంగా కదిలారు. ప్రధానితో జగన్ సుదీర్ఘ భేటీతో చంద్రబాబు క్యాంపులో సందేహాలు పెరిగాయి. తమ పొత్తు ద్వారా బీజేపీ ఇక వైసీపీని దూరం పెడుతుందని భావించారు. కానీ, ఇటు తమతో పొత్తు అటు జగన్ తో స్నేహం అన్నట్లుగా బీజేపీ తీరు టీడీపీ క్యాంపు అంతు చిక్కటం లేదు. అదే సమయంలో బీజేపీతో దూరంగా ఉంటే నష్టం తప్పదనే ఆందోళన వెంటాడుతోంది. ఇదే సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ సీట్ల లెక్కలు కీలకంగా మారుతున్నాయి. సీట్ల ఖరారులో బీజేపీ పట్టు బిగిస్తోంది. ఖచ్చితంగా తమ రెండు పార్టీలకు 50 అసెంబ్లీ, 10 ఎంపీ స్థానాలు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బీజేపీకి కోరిన విధంగా సీట్లు ఇస్తే సొంత పార్టీ నుంచి సమస్యలు వస్తాయి. ఇవ్వకపోతే బీజేపీతో పొత్తు సందేహంగా కనిపిస్తోంది. బీజేపీ నేతలు పొత్తు ప్రకటన పైన

6లో ▶

### ఎమ్మెల్యేల బదిలీ పేరుతో

# సీఎం జగన్ కొత్త పథకం

## - వైసీపీ నేతలు ఉత్తరాంధ్రను దోచుకున్నారన్న లోకేశ్



**శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)** ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు దోచుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని శంఖారావం బహిరంగ సభలో సోమవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వైసీపీ నేతలు భూకబ్జాలకు పాల్పడుతూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ ఎమ్మెల్యేల బదిలీ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని.. ఒక నియోజకవర్గంలో పని చేయని వారు ఇంకో నియోజకవర్గానికి పని చేస్తారా.? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినప్పుడే జగన్ ఓటమి అంగీకరించారని అన్నారు. 'సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి కొత్త బ్రాండ్స్ తీసుకొచ్చి మద్యం తయారీ, విక్రయం వాళ్లే చేస్తూ జనం డబ్బు లాగేస్తున్నారు. 151 సీట్లు గెలిచిన జగన్ రాష్ట్రానికి ఏం సాధించారు?. ఢిల్లీలో ఉన్న వైసీపీ ఎంపీలే ఆయనకు బైబై అంటున్నారు. వంద సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ కట్ చేశారు. రాబోయేది టీడీపీ - జనసేన ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఉద్యోగం ఆలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం. 3

6లో ▶

# తెలంగాణ పోలీస్ శాఖలో భారీ బదిలీలు

## - 110 మంది డీఎస్పీలు బదిలీ
## - 39 మంది అదనపు ఎస్పీల బదిలీ
## - 12 మంది ఐపీఎస్‌ల బదిలీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీల పర్వం కొనసాగుతోంది. ఇదివరకే పలుమార్లు ఐఏఎస్, ఐపీఎస్ లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రభుత్వ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తున్నామంటూ ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ ఆరు గ్యారంటీలను, ఇతర హామీలను అమలు చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సోమవారం సాయంత్రం 12 మంది పోలీస్

6లో ▶

# అసెంబ్లీలో సింగిల్ హ్యాండ్ హరీశ్

## - పర్ఫామెన్స్ అదిరిందంటూ కేటీఆర్ ప్రశంసలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీలో సోమవారం జరిగిన చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీరును బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశంసించారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై సుదీర్ఘమైన వాదోపవాదాలు జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఎక్స్ ద్వారా స్పందిస్తూ "హరీష్ గారు నేటి అసెంబ్లీలో అద్భుత ప్రదర్శన చేస్తూ మాట్లాడారు. కృష్ణా జలాలు/కేఆర్ఎంబీకి

6లో ▶

### తెలంగాణ అసెంబ్లీలో

# వైఎస్ జగన్ స్పీచ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కృష్ణా నీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ విధానాలు, లోపాల వల్లే జల దోపిడీ జరిగిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఇరిగేషన్ సెక్రటరీగా ఉన్న ఐఏఎస్ స్మితా సబర్వాల్ రాసిన లేఖను ఉత్తమ్ చదివి వినిపించారు. కృష్ణా నది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు తాము అంగీకరిస్తున్నామని ఆ లేఖలో రాసినట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని స్పష్టం చేశారు.

**తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన**

6లో ▶

## రాజీవ్ గృహకల్పలో భారత్ వికసిత సంకల్పయాత్ర

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే నరేంద్ర మోదీ గారి ధ్యేయం -శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** భారత్ వికసిత సంకల్ప్ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వెంటనే ప్రజలకు లబ్ధి పరచడమే ధ్యేయంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యంగా పాల్గొన్న పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి పథంలో నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలతో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారనీ అన్నారు, మహిళల కోసం ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పేద ప్రజల ఆరోగ్యం కోసం పీఎం సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్, చిరు వ్యాపారులు కోసం ముద్ర లోన్, చేతి వృత్తులు కోసం విశ్వకర్మ యోజన, ఆధార్ అప్డేట్స్ వంటి అనేక కేంద్ర పథకాలు అందరికీ అందాలనే సదుద్దేశంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హత ఉన్నవారికి లబ్ధి చేకూరేలా చేయడం ఎంతో మందికి ఉపయోగకరమని అన్నారు, ఈ కార్యక్రమాన్ని అన్ని కాలనీలలో నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రాము, డివిజన్ అధ్యక్షులు రాజు శెట్టి, రమేష్, నరసింహ ,శ్రీను, అజయ్, విజయలక్ష్మి, శ్యామ్, అఖిల్, ఆంజనేయులు, మీన, జ్యోతి, సుజాత, సుస్మిత, రాజేష్, స్వాతి, కౌసల్య, సుభాష్, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఛలో నల్లగొండ బహిరంగ సభను

# జయప్రదం చేయండి

**- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఈనెల 13న నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్నఛల్ నల్గొండ భారీ బహిరంగ సభకు వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, ఈ సభకు నియోజకవర్గం నుండి కార్పోరేటర్లు, నియోజకవర్గ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షునిగా బాలసాయి హరిప్రసాద్ మాదిగ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది, జిల్లా అధ్యక్షునిగా బాలసాయి హరిప్రసాద్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులునిగ , బాయిగడ్డ రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పిరంగుల కృష్ణ, కార్యదర్శిగా మీసాల కృష్ణ, బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా, రూపుల నర్సింలు కోశాధికారిగా ఎర్ర దేవదాస్, ప్రచార కార్యదర్శి మత్యరి ఏసు, పెద్దలింగన్నగారి నాగయ్య, పుర్ర మల్లయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్ మాట్లాడుతూ, నామీద నమ్మకముండి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న కి జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గుర్రాల శీనన్న కి కోరు కమిటీ సభ్యులు పుర్ర ప్రభాకర్ అన్నకి, బాలమణి అక్క కి, పోసాని అక్కకి, రాష్ట్ర నాయకులు సంజీవులు అన్న కి ,లింగం అన్న కి,నాందేడ్ దుర్గయ్య కి ,గుడ్డి కృష్ణ,కి, ధన్యవాదాలు తెలిపారు,రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన కట్టుబడి ఉంటానన వరు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ కిష్టాపూర్ గ్రామ వరిగొంతం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ తహసీల్దార్ గా వెంకారెడ్డి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ తహసీల్దార్ గా కె.వెంకారెడ్డి నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న కె.వెంకారెడ్డిని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా నియమిస్తూ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ రావు సస్పెషన్ కు గురైన విషయం విదితమే.కాగా రాజేంద్రనగర్ డివిజన్ ఆరిడీఓ మల్లయ్య ఇక్కడ ఇన్చార్జ్ డిప్యూటీ కలెక్టర్ గా వ్యవహరించారు. ఐతే మల్లయ్య తాజాగా గోధావరి ఖనికి బదిలీ అవ్వగా ఆయన స్థానంలో కే.వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు.

## ప్లాస్టిక్ కవర్ల తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

**-కోల రవిందర్ ముదిరాజ్**




**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని అందుకు ప్లాస్టిక్ కవర్ల తయారీ కేంద్రాలపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికుడు బివిపి అబ్దుల్ కలామ్ డివిజన్ కార్యదర్శి కోల రవిందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో కుత్బుల్లాపూర్, గాజులరామారం డిప్యూటీ కమిషనర్లకు రవిందర్ ముదిరాజ్ వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జంట సర్కిళ్లలో విచ్చలవిడిగా నాణ్యతలేని పాస్టిక్ కవర్లను దుకాణదారులు, హెూటల్స్, కూరగాయల విక్రయదారులు వినియోగదారులకు ఇస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని, కావున హెూల్‌సెల్ తయారీ యూనిట్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకుని నాణ్యమైన చేతి సంచులు వాడేవిధంగా విద్యార్థులకు, ప్రజలకు జీహెచ్ఎంసీ అధికారులు, ఆయా సంఘాల నాయకులు, దేవస్థాన కమిటీలు అవగాహన కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందని రవిందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్. బిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రావును కలిసిన త్రిషా పూజిత



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లోని గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఎంపికైన భద్రాచలం క్రికెటర్ త్రిషా పూజిత, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావును మర్యాదపూర్వకంగా కలిసింది. సోమవారం మాదాపూర్‌లోని తన కార్యాలయంలో త్రిషా పూజితను జగన్‌మోహన్ రావు ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. డబ్ల్యూపీఎల్‌ను వచ్చిన ప్రతి అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒత్తిడికి లోను కాకుండా స్వేచ్ఛగా ఆడి, రాష్ట్రానికి, హెచ్‌సీఏకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హెచ్‌సీఏ తరఫున ఎల్లప్పుడు పూర్తి సహాయ సహకారాలందించడానికి ఒక కుటుంబ పెద్దలాగా తాను ఉన్నానని భరోసా ఇచ్చారు.

## ఆసియా ఖండంలోని అతిపెద్ద జాతర

# తెలంగాణ కుంభమేళా

**మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా చామర్తి కిషోర్**



**ఏటూరునాగారం(ప్రశ్నన్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగే గిరిజనుల ఆరాధ్య దైవ్యం ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది ఈనెల ఫిబ్రవరి లో జరిగే జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మేడారం జాతర ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన చామర్తి కిషోర్ ను నియమించింది, ఈనెల ఫిబ్రవరి 15వ తారీఖు నాడున రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కొంగల శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైకోర్టు న్యాయవాది కొంగల శ్రీధర్ కురుమ జన్మదినం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై కాంగ్రెస్ జెండాను ఎగరవేయాల ని అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చినా భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి చాలామంది నాయకులు చేరుతారని రేవంత్ రెడ్డి పరిపాలనకు ప్రజలు నాయకులు స్వాగతిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల ను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుందని ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు కార్యచరణ చేపట్టారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక లోక్ సభ స్థానాలు గెలుచుకుంటుందని ప్రతి కార్యకర్త పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఎలా కట్టబెట్టారో అలాగనే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకుడు గరిక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో కరెంటు తీగలు అమర్చినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తాం.

**ఉక్కుపాదం మోపే దిశగా చర్యలు : ఎస్ పి శబరిష్**



**ములుగు( ప్రశ్న న్యూస్)** వన్యప్రాణులను వేటాడే ఉద్దేశంతో పొలాలలో, అడవుల్లో కరెంటు తీగలను అమరుస్తున్నారని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని సోమవారం జిల్లా ఎస్పీ ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లాలో మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో వన్యప్రాణులను వేటాడే ఉద్దేశంతో కానీ అడవి జంతువుల నుండి వారి పంటను రక్షించుకోవడానికి కానీ కొందరు స్థానిక అడవులు లేదా పొలాలలో విద్యుత్ తీగలను అమరుస్తున్నారని దానిద్వారా అనేక మూగజీవాలు మరియు మనుషులు మృత్యువాత పడుతున్నారని అలా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన శిక్షలు పడేలా చేస్తామని జిల్లా ఎస్పీ శబరిష్ హేచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొలాలలో అడవులలో కరెంటు వైర్ లు అక్రమంగా అమర్చే వారి జాబితా స్థానిక పోలీస్ వారి ద్వారా తెప్పిస్తామని వారిపై విచారణ జరిపిస్తామని రుజువైతే వారిని జైలుకు పంపడం ఖాయమని ఇకపై వారిని ఉపేక్షించేది లేదని ఎస్ పి తెలియచేసారు. ఎవరికైనా అక్రమంగా కరెంటు వైర్ లు పెట్టే వారి సమాచారం తెలిసినట్లయితే వెంటనే మీ స్థానిక పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని లేదా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 69 ఆర్జీలు , జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 69 మంది నుండి అర్జీ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 69 ఫిర్యాదులను స్వీకరించ గా లింగం హవేలీ ఘనపూర్, వినోద్ నిజాంపేట్, మహేందర్ చేగుంట,బుదమ్మ శివంపెట్ ,నుంచి ధరణి ,భు సమస్యల పరిష్కారం కోసం 44 మంది ,పరమేష్ తూప్రాన్, కిషన్ హవేలీ ఘనపూర్, ప్రసాద్ పాపన్నపెట్, సొమ్ము మెదక్ , నుంచి పెన్షన్ కోసం 6 మంది , రవి మెదక్ ,కిరణ్ పాపన్నపెట్ నుంచి ఉద్యోగ , ఉపాధి కోసం 2 ,ఇతర సమస్యల గురించి 17 మంది నుంచి ఆర్జిలు స్వీకరించమని, మొత్తం కలిసి 69 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. స్వీకరించిన పిర్యాదులు త్వరగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిఆర్ఓ పద్మశ్రీ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## తెలంగాణ పోలీసులు దేశంలోనే “నెంబర్ వన్”



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పోలీసులకు ఓప్రత్యేకత ఉంది.ఎంత పెద్ద చిక్కు ముడులు కూడా ఇట్టే పరిష్కరిస్తారు.నేరం చేసే వ్యక్తి తనను ఎవ్వరూ ఏమీ చేయలేరని ధీమాతో ఉంటారు.కానీ సంఘటన స్థలంలో ఎదైనా చిన్న ఆధారం దొరుకుతే చాలుపోలీస్ బాసులకు నేరస్తులఆచూకీ కనిపెట్టడం పెద్ద విషయం కాదని ఎన్నో సందర్భాల్లో చెధించిన కేసులు వెలుగులోకి వచ్చిన విషయం అందరికి తెలిసిందే.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నో మరెన్నో చిక్కుముడులు విప్పిన మేధావులు తెలంగాణ పోలీసులు.మరో అద్భుతమైన విషయం ఏమిటంటే దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాల పోలీస్ శాఖకు చెందిన ఉన్నత అధికారులు జటిలమైన కేసుల అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసుల సహాయం, సహకారంతో చెధించిన కేసులవివరాలు కోకొల్లలు.తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 నుంచి”ఫ్రెండ్లీ పోలీస్”తో మరింతగా ప్రజలకు దగ్గరై శాంతి భద్రతలు ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు అద్భుతమైన సేవలు అందిస్తున్నారు.ఇలా చాంతాడంత చెప్పుకొచ్చు తెలంగాణ పోలీసుల గురించి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత పోలీస్ శాఖను మరింత పటిష్టంగా అమలు చేయాలనే దృడ సంకల్పంతో గతంలో ఏ ప్రభుత్వాలు తీసుకోలేని సాహసోపేతమైన నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంది.ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో ఉన్న పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఉన్న అధికారులు, సిబ్బందిని ఏక కాలంలో బదిలీలు చేయడం అందర్నీఆశ్చర్యపరిచింది.అలాగే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను కూడా సంకోచించకుండా బదిలీతో పాటు సస్పెండ్ చేసినదాఖలాలు లేకపోలేవు.నిన్న పంజాగుట్ట ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి సంబంధించిన సతీష్ తన సోదరి వివాహం నిమిత్తం పైసా పైసా కూడబెట్టిన వ్యక్తి.మూడున్నర తులాల బంగారంయాభై వేల రూపాయల నగదుఅలాగే విలువైన పట్టు చీరలు సంచీలో పెట్టుకొని పంజాగుట్ట ప్రాంతం నుంచి తన సోదరి వివాహం జరుగుతున్న “బాలాగార్డెన్” లో ఉన్న కల్యాణ మండపానికి రాపిడ్ కారు బుక్ చేసుకొని బయలు దేరాడు.గమ్యం చేరుకున్నాక హడావిడిలో తనతో పాటు తెచ్చుకున్న బ్యాగ్ కారులో మర్చిపోయాడు.

మరిచిన సంచి గుర్తు వచ్చి, బాలాపూర్ రహదారి శివాజీ చౌక్ వద్ద విధి నిర్వహణలో ఉన్న పెట్రోల్ మొబైల్ పోలీసులకు విషయం తెలియజేసిన బాధితుడు సతీష్.వెంటనే హుటాహుటిన పెట్రోల్ మొబైల్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సురేందర్ హెచ్ జీరవీందర్ చాకచక్యంగా బాలాపూర్ ఇన్స్పెక్టర్ కి సమాచారం అందించారు.బాలాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి సూచనలు మేరకు బ్లూ కోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్, హెచ్ జీ ప్రవీణ్ అలెర్ట్‌చేయగా వారు వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో క్యాబ్ డ్రైవర్ ను కారులో ఉన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని ఉన్నత అధికారులకు అప్పగించారు.విషయం తెలుసుకున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు బాధితుని బ్యాగ్ నుకొన్ని గంటల్లోనే కారు ఆచూకీ కనిపెట్టడం, విలువైన వస్తువులను, డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు హెూం గార్డును అభినందించారు. అలాగే వారికి రివార్డులు కూడా అందజేశారు సిపి.

### మంగళవారం రైతు సంఘాల 'ఢిల్లీ చలో'

## భారీ భద్రతతో ఢిల్లీ, హరియాణా సరిహద్దులలో ఆంక్షలు

**న్యూఢిల్లీ** : రైతు సంఘాలు మంగళవారం తలపెట్టిన 'ఢిల్లీ చలో'మార్చ్ నేపథ్యంలో దేశ రాజధానితో పాటు హరియాణా సరిహద్దుల్లో అధికారులు భారీగా బందోబస్తు చేపట్టారు.
నిషేధాజ్ఞలను అమలు చేయడంతో పాటు వాహనాల ప్రవేశాన్ని అడ్డుకునేందుకు వివిధ రకాల బారికేడ్లను ఏర్పాటు చేశారు.. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత వంటి డిమాండ్లతో సంయుక్త కిసాన్ మోర్చా, పలు ఇతర రైతు సంఘాలు ఢిల్లీ మార్చ్కి పిలుపిచ్చారు.

# అసెంబ్లీ ముందు ఏఎస్సై ఔదార్యం

**హైదరాబాద్** గాయపడి ఎగరలేకపోయిన ఒక పావురాన్ని ఒక మహిళా పోలీసు కాపాడింది. అసెంబ్లీ గన్ పార్క్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై మంజుల, కింద పడిపోయి ఉన్న పావురాన్ని గమనించే చేతుల్లోకి తీసుకుంది. ఎగరలేని స్థితిలో దాహంతో ఉన్న పావురానికి తన వద్ద ఉన్న నీళ్లను తాగించింది. పావురానికి తీవ్ర గాయం కావడంతో ఎగరలేకపోతుందని కింద పడిపోవడం గమనించి ప్రాథమిక వైద్యం అందించింది.

# మెట్రోలో పయనించిన ఎమ్మెల్సీ

**హైదరాబాద్** టీచర్స్ ఎమ్మెల్సీ అలిగుబెల్లి నర్సిరెడ్డి సాదా సీదాగా అసెంబ్లీ సమావేశానికి వచ్చారు. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి మెట్రో రైల్లో అసెంబ్లీ కి వెళ్లారు. - ప్రజాప్రతినిధి అంటే ప్రత్యేక హంగు ఆర్భాటాలు అసలు ఉందొద్దనే భావనతో ప్రజల ప్రయాణ సాధనాలే ప్రజాప్రతినిధులవి కావాలని అభిప్రాయపడ్డారు.

## మోటార్ డ్రైవర్ల దేశ వ్యాప్త సమ్మెను

# జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి పిలుపు**



**పరవాడ** డ్రైవర్లకు ఉరుతాడు లాంటి బి ఎన్ ఎస్ చట్టం తీసుకురావడం దుర్మార్గమైన చర్యని కేంద్ర బిజెపి ప్రభుత్వం పాత రోడ్డు రవాణా చట్టాన్ని 2023 డ్రైవర్లకు వ్యతిరేకంగా మోటార్ కార్మికులకు నష్టం చేసే చట్టం చేసిందనిదీనివలన డ్రైవర్లు మెడపై ఉరుతాడుగా ఉన్న బిఎంఎస్ చట్టంలోని కఠినమైన షరతులను మార్పు చేయాలని ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న మోటార్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారంఅనకాపల్లి జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెంలో ఆదివారం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం పరవాడమండల గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బి ఎన్ ఎస్ 106 సెక్షన్ ఒకటి మరియు రెండు రద్దు చేయాలని జీవో నెంబర్ 21నిపూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకితీసుకురావాలని డిమాండ్ చేశారు ఈనెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో మోటార్ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని
గని శెట్టి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులునర్సింగరావు, రామారావు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో రెండు బైకులు ఢీ, ఒకరు మృతి...



**కొలిమిగుండ్ల** : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక జమ్మలమడుగు క్రాస్ రోడ్ లో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో కలవటాల గ్రామానికి చెందిన హర్షవర్ధన్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కలవటాల గ్రామస్తులు మృతుని కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హర్షవర్ధన్ కుటుంబ సభ్యులు మృతదేహం పై పడి బోరుమని విలపించారు.మరొక బైక్ లో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు కావడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కొలిమిగుండ్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద విషయాలు తెలుసుకొని కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద రైతులు ధర్నా....



**కొలిమిగుండ్ల** : కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా చేపట్టారు. కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్నా పొలాలపై రాంకోసిమెంట్ ఫ్యాక్టరీ వారు మైనింగ్ రాయిని పొలాల మధ్యన మట్టి రోడ్డులో వెలుతుండడం వలన



సాగు చేసుకుంటున్న పొలాలపై దుమ్ము పడటంతో పంటలు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని ఇప్పటికే ఎకరాకు 25టన్నుల చీని పంట రావాల్సి ఉండగా దిగుబడి చానా తగ్గిపోయి నష్టపోయామని రాంకో యాజమాన్యం వారు తమకు వెంటనే పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫ్యాక్టరీలోకి వెళ్తున్న లారీలను అడ్డుకొనిరైతులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు సోమవారం నాడు తెలిపారు.

# అవిసె గింజలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

**- నిత్యం సేవిస్తే గుండె జబ్బులు, షుగర్ బాధ దూరం**
**- ప్రతిరోజు తీసుకోవడంతో చెడు**
**- కొలెస్ట్రాల్ పరార్ నిత్యం ఆరోగ్యమే**
**పిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యమే ఆరోగ్యం**

కాలం మారింది. మనం తీసుకునే ఆహారం కూడా మారింది. ఫలితంగా సగటు ఆయుర్దాయం తగ్గిపోతుంది. దీనికి తోడు ముమ్మరిస్తున్న వ్యాధులు మనిషి జీవనాన్ని సవాల్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులో భాగంగానే పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జీర్ణ క్రియ మెరుగుపడుతుందని రక్త ప్రసరణ వ్యవస్థ బాగుంటుందని ఇతర రుగ్మతలు కూడా తగ్గు ముఖం పడతాయని అంటున్నారు. అయితే ఈ పీచు పదార్థం అవిసె గింజల్లో ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. అయితే వెనుకటి రోజుల్లో అవిసె గింజలను ప్రధాన ఆహారంగా తీసుకునేవారు. దీనివల్ల అప్పటి మనుషులు ఆరోగ్యంగా ఉండేవారు. ఇప్పటిలాగా దీర్ఘకాలిక రుగ్మతలకు గురయ్యేవారు కాదు. కాలక్రమంలో అవిసె పంటను సాగు చేయడం తగ్గిపోయింది. దీంతో వాటిని తినడం కూడా తగ్గిపోయింది. ఉత్తరాది రాష్ట్రాలలో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తారు కాబట్టి ఆ రాష్ట్రాల నుంచి అవిసె గింజలు దిగుమతి అవుతున్నాయి. వైద్యులు కూడా సూచిస్తుండడంతో వీటిని తినే వారి సంఖ్య పెరిగిపోయింది. ఇంతకీ అవిసె గింజలు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఈ కథనంలో తెలుసుకుందాం. అవిసె గింజలు వాత, పిత్త, కఫ దోషాలను నివారిస్తాయని ఆయుర్వేద గ్రంథాలు చెబుతున్నాయి. ఆయుర్వేద గ్రంథాల ప్రకారం అవిసె గింజలను త్రి దోష నివారిణిలుగా పేర్కొంటారు. ముందుగానే చెప్పినట్టు ఈ గింజలలో ఎక్కువగా పీచు పదార్థం ఉంటుంది. ఇది పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దీనివల్ల మలబద్ధకం అనే సమస్య ఉండదు. అంతేకాదు తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణమయ్యేలాగా చేస్తుంది. పేగులలో అకస్మాత్తుగా కలిగే వాపును నిరోధిస్తుంది. ఈ గింజలలో ఒమేగాబి3 ఫాటీ యాసిడ్స్ ఉండటంవల్ల శరీరంలో అకస్మాత్తుగా కలిగే మంటలను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ వంటి వ్యాధులను తగ్గిస్తాయి. అవిసె గింజలు రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధీకరిస్తాయి. మధుమేహంతో బాధపడే రోగులు అవిసె గింజలను ఆహారంగా తీసుకుంటే గ్లూకోజ్ క్రమబద్ధీకరణకు గురవుతుంది. దీనివల్ల మధుమేహం వ్యాధి బాధించదు. అవిసె గింజలు లినో లెనిక్ యాసిడ్ ఉంటుంది.



ఇది గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ ఉంటుంది. గుండెపోటును నివారిస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్, ఇతర చెడు కొలెస్ట్రాళ్ళను తగ్గిస్తుంది. ధమనులలో రక్తం గడ్డ కట్టడాన్ని నివారిస్తుంది. అవిసె గింజలను తినడం ద్వారా శరీరానికి రోగనిరోధక శక్తి సమకూరుతుంది. విటమిన్లు శరీర వృద్ధికి సహాయపడతాయి. జుట్టు రాలడాన్ని ఇవి నిరోధిస్తాయి. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. చర్మంలో తేమను నిత్యం సంరక్షిస్తూ ఉంటాయి.

## వన్యమృగాల కోసం కరెంట్ కంచే ఏర్పాటు

**- విద్యుత్ షాక్‌తో కానిస్టేబుల్ మృతి**



**భూపాలపల్లి** : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ తో ఆదివారం సాయంత్రం ఓ కానిస్టే బుల్ మృతి చెందాడు. వన్యమృగాల కోసం ఏర్పాటుచేసిన కరెంటు వైర్లు తగిలి విధి నిర్వహ ణలో మృతి చెందాడు. కాటారం మండల పరిధిలోని నస్తూర్ పల్లిలో ఈ ఘటన జరిగింది.నస్తూర్ పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నారనే సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కు అందింది. దీంతో కానిస్టేబుల్ ప్రవీణ్, మరికొందరు సిబ్బందితో కలిసి కూబింగ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో వణ్యప్రాణులు వేట కోసం ఏర్పాటు చేసిన కరెంటు వైర్లు తగిలి ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరుపైవిచారణ ప్రారంభిచంఆరు. కరెంట్ ట్రాప్ ను పెట్టినవారి కోసం గాలిస్తున్నారు.

## ఆసుపత్రి సిబ్బంది జీతాలకోసం నిరసన

**హైదరాబాద్** మలక్ పేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.
ఆసుపత్రిలో పేషంట్ కేర్, సిబ్బంది సెక్యూరిటీ గార్డ్,శానిటేషన్ కార్మికుల వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాలుగు నెలలుగా జీతాలు లేక కుటుంబం పస్థులు వుంటున్నామనిఇంటి కిరాయిలు కూడా కట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు చెలించే వరకు విధులకు హాజరు కామని తెలిపారు.

## వాలెంటైన్ డేను బహిష్కరించాలి

**హైదరాబాద్** విదేశీ విష సంస్కృతిని వ్యతిరేకించాలని బజరంగ్ దళ్ పిలుపునిచ్చింది.ఫిబ్రవరి 14న (ప్రేమికుల రోజు) వాలెంటైన్స్ డే ను నిరసిస్తూ గ్రీటింగ్స్ కార్డులను అబిడ్స్ జిపిఓ వద్ద దాహనం చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భారతీయ విలువల గురించి నేటి తరానికి అవగాహన కల్పించడంలో భాగంగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వాలంటైన్స్ డే గ్రీటింగ్స్ ను దహనం చేశారు.

## కొప్పాక గ్రామంలో ఉద్రిక్తత

**ఏలూరు** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. స్థానికంగా వుంటున్నల చెందిన కాటేపల్లి నాగ సురేష్ అనే వ్యక్తి ఇంటిమీద దాడి జరిగింది. ఈ దాడిలో టిడిపి కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ దాడిలో సుమారు 3 లక్షల రూపాయిలు ఆస్తి నష్టమని బాధితులు తెలిపారు. దాడి చేసిన వారు వైఎస్సార్సీపీ కార్యకర్తలు గా ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని ఏలూరు జిల్లా సర్వేజనా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**- గ్రూప్ 1 నోటిఫికేషన్‌కు రూట్ క్లియర్.. వయోపరిమితి పెంపు..**

**హైదరాబాద్ :** ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గ్రూప్ -1 ఎగ్జామ్ రాసేందుకు తరుణం ఆసన్నమైంది. కాంగ్రెస్ సర్కారు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయింది. గతంలో లీకేజీ, కోర్టు కేసులతో రెండు సార్లు రాసిన పరీక్ష రద్దు కాగా బోర్డు ప్రక్షాళన, పోస్టుల సంఖ్య పెంపుతో రేవంత్ సర్కారు నయా నోటిఫికేషన్?కు సర్వం సిద్ధం ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గ్రూప్ -1 ఎగ్జామ్ రాసేందుకు తరుణం ఆసన్నమైంది. కాంగ్రెస్ సర్కారు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయింది. గతంలో లీకేజీ, కోర్టు కేసులతో రెండు సార్లు రాసిన పరీక్ష రద్దు కాగా బోర్డు ప్రక్షాళన, పోస్టుల సంఖ్య పెంపుతో రేవంత్ సర్కారు నయా నోటిఫికేషన్?కు సర్వం సిద్ధం చేసింది. తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్?ను ప్రక్షాళన చేశాక నోటిఫికేషన్లు ఇవ్వాలని భావించింది. అందుకు అనుగుణంగా బోర్డు చైర్మన్, సభ్యుల రాజీనామా తర్వాత బోర్డు కొత్త చైర్మన్?గా మహేందర్ రెడ్డి సహా సభ్యుల బాధ్యతలు స్వీకరణ పూర్తైంది.తొలి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఉన్న అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ కమిషన్ ముందుకు వచ్చింది. గ్రూప్ -1 నోటిఫికేషన్ ఇవ్వాలని అందుకు గతంలో ఉన్న 503 పోస్టులకు అదనంగా మరో 60 పోస్టులను యాడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఫ్రెష్ గా 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల రెండు రోజుల్లో విడుదలయ్యే ఛాన్స్ ఉంది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలిసారి రెండేళ్ల క్రితం గ్రూప్ వన్ నోటిఫికేషన్ వచ్చింది. 2022 అక్టోబర్ 16 ప్రిలిమ్స్ ఎగ్జామ్ నిర్వహించగా.. దాదాపు రెండున్నర లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. కానీ గతేడాది పేపర్ లీకేజీ వ్యవహారంతో ఆ పరీక్ష రద్దు అయింది. తర్వాత గతేడాది జూన్ 11 ఎగ్జామ్ పెట్టగా ఈ సారి బోర్డు నిర్వాకంతో బయోమెట్రిక్ తీసుకోలేదన్న కారణాలతో హైకోర్టు పరీక్షను రద్దు చేసింది.దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఆనాటి పిటిషన్ ఇప్పుడు నోటిఫికేషన్ విడుదలకు అడ్డంకి మారడంతో ప్రస్తుత బోర్డు దాన్ని విత్ డ్రా చేసుకుంది. దీంతో నయా నోటిఫికేషన్ రూట్ క్లియర్ అయింది. కొత్తగా నోటిఫికేషనే కాదు నిరుద్యోగులకు సర్కారు మరో తీపి కబురు కూడా చెప్పింది. పోస్టుల సంఖ్యను మరో 60 పెంచడంతో పాటు అభ్యర్థుల వయోపరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2 సంవత్సరాల వయోపరిమితి పెంచుతూ పాత నిబంధనను సడలిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. దీంతో టీఎస్పీఎస్సీ కొత్తగా విడుదల చేసే గ్రూప్ -1 నోటిఫికేషన్?లో ఎలాంటి రిలీఫ్స్ ఉంటాయని నిరుద్యోగులు మరింత ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు వీలులేకుండా గ్రూప్1 ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుకుంటున్నారు అభ్యర్థులు

## చత్రపతి శివాజీ జన్మదినం రోజు సెలవు దినం ప్రకటించాలి : సిడి చవాన్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని, శివాజీ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ చైర్మన్ సిడి చవాన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రోహిన్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సెలవు దినం ప్రకటించాలని కోరుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడి చవాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సందర్భాల్లో సెలవు దినాలు ప్రకటించడం హర్షనీయమన్నారు. చత్రపతి శివాజీ జయంతి రోజు కూడా సెలవు దినం ప్రకటిస్తారని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కాణిపాకంలో ఉభయదారుల ధర్నా

**చిత్తూరు** కాణిపాకం దేవస్థానం కార్య నిర్వాహణాధికారి కార్యాలయం ముందు కాణిపాకం ఉభయదారులు ధర్నాకు దిగారు. . కాణిపాకం కార్యక్రమాల్లో ఉభయ దార్లకి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న ఆలయ ఈవో, చైర్మన్ పై ఉభయ దారులు మండి పడుతున్నారు.ఆదివారం నాడు ఆలయ చైర్మన్, ఈవో కాణిపాకం చరిత్ర గ్రంథమును ముఖ్యమంత్రి జగన్ దగ్గర ఆవిష్కరించడంతో ఉభయ దారులు మండిపడ్డారు. . ఆ గ్రంథంలో ఉభయదారుల ప్రస్థానం లేదని ఆరోపించారు. కాణిపాకం ఇంత అభివృద్ధి చెందిందంటే మా కృషి ఉంది. ఉభయ దారులు ఉనికి లేకుండా చేస్తున్న ఈవో ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఈవో క్షమాపణ చెప్పి వెంటనే బదిలీ చేయాలని డిమాండ్లు చేసారు. అంతవరకు ధర్నా విరమించింది లేదని నిరసనకారులు భీష్మించి కూర్చున్నారు.

## రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్లు దాఖలు చేసిన వైసీపీ అభ్యర్థులు

**అమరావతి** త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వైసీపీ సభ్యులు గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిలు సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగాఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయుక్త కార్యదర్శి యం.విజయరాజు వద్ద వారి నామినేషన్లను దాఖలు చేశారు.
ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పివి.సుబ్బారెడ్డి, ఉపకార్యదర్శి వనితా రాణి, అభ్యర్థులతరపున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ 1.30కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉదయభాను

**జగ్గయ్యపేట** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. పెనుగంచిప్రోలుమండలం, ముచ్చింతల గ్రామం నందు 1 కోటి రూపాయలతో ముచ్చింతల - తాళ్లూరు గ్రామం వరకు బి.టి రోడ్డు ప్రారంభం మరియు అనిగండ్లపాడు గ్రామం నందు 16 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు ప్రారంభం, 13 లక్షలరూపాయలతో అనిగండ్లపాడు పంచాయతీ కార్యాలయం నుండి జగనన్న కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలలో ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా వసతుల కల్పనలో, పల్లెలు పట్టణాలతోపోటీ పడుతున్నాయని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రధాన రహదారులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను కూడా మన ప్రభుత్వంచేసిందని వివరించారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అందించామన్నారు. ప్రజలు గత చంద్రబాబు ప్రభుత్వానికి నేడు జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు.మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## అనుమానంతో దాడి : వ్యక్తి మృతి

**నిజామాబాద్** నిజామాబాద్ నగరంలోని గాయత్రి నగర్ లో దారుణం జరిగింది. పిల్లలను ఎత్తుకు పోయేందుకు వచ్చాడనే అనుమానంతో వ్యక్తిపై స్థానికుల దాడి చేసారు.తీవ్ర గాయలతో వ్యక్తి మృతి చెందాడు. మృతుడు పశువుల కాపరిగా గుర్తించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మేడిగడ్డకు బీజేపీ పోవడంలేదు

**హైదరాబాద్** అసెంబ్లీ లాబిలో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సూట్ కేసులలో తేడాలు వచ్చాయి కాబట్టే మేడిగడ్డ సందర్శనకు ప్రభుత్వం వెళ్తుంది. మేడిగడ్డ సందర్శనకు బిజెపి వెళ్లడం లేదు. ఇప్పటికే మంత్రులు, అధికారులు వెళ్లి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ కూడా చేశారు కదా. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు అయిందనేది అందరికి తెలిసిందే.. ఇప్పుడు కొత్తగా వెళ్లి చూడాల్సిందేమి లేదని అయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు

# టీడీపీ శంఖారావం

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**
**- మంచూరి సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు** రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు, జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావమని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.శంఖారావం ద్వారా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించి జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారన్నారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని సూర్యనారాయణ రెడ్డి ఉన్నారు కేవలం 70 రోజుల్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పడిపోవడం ఖాయమని తెలిపారు తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా పాలనలోకి వస్తాయన్న ఆత్మవిశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు. తెలుగుదేశం జనసేన పార్టీలను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలంతా ఇప్పటినుంచి సిద్ధంగా ఉన్నట్లు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

## సైబర్ నేరగాళ్ల చేతిలో

# మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

**- లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు**
**- సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ నెంబర్ కు ఫోన్ చేయండి**
**- ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు**
**- బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్**

**బద్వేలు** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి జిల్లాలో పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీలుగా మార్చుకొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్ లు చేయడం జరుగుతుంది. అలాంటి వాటిని ఎవరు నమ్మరాదని పై స్థాయి అధికారులు ఎవరూ డబ్బులు అడగరని తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు.

లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని సీఐ యుగంధర్ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

# "సేవా రత్న" నేషనల్ అవార్డు అందుకున్న "చుక్క గంగారెడ్డి"

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి "సేవా రత్న" నేషనల్ అవార్డు - 2024 ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 11 ఆదివారం సాయంత్రం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా? యు.సుబ్రమనియన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్ ల చేతుల మీదుగా చుక్క గంగారెడ్డి కి "సేవారత్న నేషనల్ అవార్డు" ను అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ చుక్క గంగారెడ్డి ఉద్యమాల చరిత్రను, సమాజానికి ఆయన చేసిన సేవలను, జర్నలిస్ట్ గా రచించిన వార్తాంశాలను కొనియాడారు. రక్తదానం, విద్యా దానం, సేవా దానంలతో పాటు ఆర్టీఐ కార్యకర్తగా, హక్కుల కార్యకర్తగా, అవినీతి - అక్రమాల, దోపిడీల నిర్మూలన కోసం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చుక్క గంగారెడ్డి చేసిన పోరాటాలను, ఇతరత్రా సేవలను గుర్తించి ఈ అవార్డ్ ప్రదానం చేయడం జరిగిందన్నారు.

**జాతీయ అవార్డ్** సెలక్షన్ కమిటీ సభ్యులు తాల్లపల్లి సురేందర్ గౌడ్ సూచనలతో, బి.ఎస్.ఎ. రాష్ట్ర అధ్యక్షులు, అవార్డుల సెలక్షన్ కమిటీ సభ్యులైన యం.యం.గౌతమ్ ల ప్రతిపాదనల మేరకు వాస్తవాలను, ఆధారాలను పరిశీలించి చుక్క గంగారెడ్డి కి ఈ అవార్డ్ ప్రధానం చేయడం జరిగిందని నేషనల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్లా రాధా కృష్ణ వివరించారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఇలాంటి అవార్డులను అందజేస్తున్నట్లు నల్లా రాధా కృష్ణ తెలియ జేశారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర, అస్సాం, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి సుమారుగా 600 మందికి పైగా డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనారని ఆయన తెలియజేశారు.ప్రముఖ సినీ, గేయ రచయిత, ప్రజా కవి, గాయకుడు మిట్టపల్లి సురేందర్, బహుజన సాహిత్య అకాడమి సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరి జి.విష్ణువర్ధన్, కమిటి సభ్యులు యం.యం. గౌతమ్, బాదె వెంకటేశం, తాటికంటి అయిలయ్య, వంగ కుమారస్వామి, వై.రవీంద్రప్రసాద్, ముక్కెర సంపత్ కుమార్ తదతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు

# కుప్పంలో వైసిపికి షాక్..

**- 25 మంది వైకాపా నేతలు తమ కుటుంబ సభ్యులతో తేదేపా పార్టీలో చేరిక**



**చిత్తూరు** చిత్తూరు జిల్లా, కుప్పం మండలంలోని వేపురు మిట్టపల్లి గ్రామంలో వైసీపీ నాయకుల ముఖ్య అనుచరులు సుమారు 25 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కుప్పం తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో పార్టీలో చేరినారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతోందిని అయన అన్నారు..

# రాష్ట్ర ప్రజలు మోసపోయారు

**అనకాపల్లి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ మోసపోయి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు అవుతుంది అని టిడిపి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అనిత అన్నారు. రాష్ట్రం లో అన్ని వర్గాలు వారు కూడా మోసపోయి ఎవరు కూడా సంతోషం గా లేరు. రాష్ట్ర ప్రజలను రాష్ట్ర భవిష్యత్తును కాపాడ్డానికి రాష్ట్ర యువతను కాపాడ్డానికి మొన్నటి వరకు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర చేశారని అన్నారు.చంద్రబాబునాయుడు, లోకేష్. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి వీలు ముగ్గురు అవసరం. యువత అందరూ బయటకు వచ్చి వాళ్లకు సంఘీభావం తెలపటం అందరూ చూశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లో వ్యాపింపచేయాలని టిడిపి జనసేన ప్రభుత్వ ఏర్పాటు చేయాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పేరుట ఉత్రంధరా జిల్లాలో పర్యటించడం జరుగుతుందని అని అనిత అన్నారు. రాష్ట్రం ఒక సైకో చేతిలో ఉందని రాష్ట్ర అంధకారంలో ఉందని రాష్ట్ర ప్రజలు గుర్తుపెట్టుకోవాలని అనిత అన్నారు. సైకో జగన్ మాకొద్దు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కావలి అని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నారో రాష్ట్ర ప్రజలు గమనించాలి. ఎలక్షన్ స్టంట్ కోసం ఇప్పటికిప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఇంకా రాష్ట్ర యువతను మోసం చెయ్యాలి అని చూస్తున్నారని అన్నారు.

## బీజేపీ పురందేశ్వరిని కలిసిన మత్స్య కారులు



**అమరావతి** ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరితో మత్స్యకారులు భేటీ అయ్యారు. మత్స్యకారులకు టికెట్ల కేటాయింపుపై బీజేపీ ఫోకస్ చేయాలి. చేస్తాం. మత్స్యకారులు జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలు ఽ పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. చంద్రమౌళి నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని మత్స్యకారులు కలిసారు. ఈ మేరకు ఇవాళ విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఏ ఏ జిల్లాల్లో మత్స్యకారుల డిసైడింగ్ ఫ్యాక్టర్ ఉందో.. పూర్తి వివరాలతో పురంధేశ్వరికి నివేదిక అందజేసారు.

# మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన టిడ్కో లబ్దిదారులు

**మండపేట నియోజకవర్గం** మండపేట మున్సిపల్ కార్యాలయాన్ని స్దానిక ఎమ్మెల్యే వేగుళ్లతో కలిసి టిట్కో గృహాల లబ్దిదారులు ముట్టడించారు. టిట్కో గృహాలు వెంటనే అదించాలని బ్యాక్ లోనులకు సంబంధించిన వడ్డి ప్రభుత్వంమే చెల్లించాలని డిమాడ్ చేసారు. మండపేట మున్సిపల్ కార్యాలయం గేటు ఎదురుగా బైటాయించారు. మండపేట టిట్కో గృహాలు అందిస్తామని ఏడు సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఇళ్లు అందిచలేదని బ్యాంకువారు లోను వడ్డి కట్టాలని లబ్ధిదారులును ఇబ్బంది పెడుతున్నారు అని వాపోయారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బ్యాకులకి ఎలాటి వడ్డి చెల్లించలసిన అవసరం లేదని వడ్డి ప్రభుత్వంమే చెల్లిస్తుందని కౌన్సిల్ మీటింగ్ లొ చెప్పినప్పటికీ బ్యాంకు వారు ఒప్పుకొవడం లేదని మాకు ఇప్పటికీ గ్రుహాలు అదించకుండా వాయుదాలు ఎలా చెల్లించగమని అన్నారు ఇంటి అద్దెలు చెల్లించాలా బ్యాంకులకు రుణాలు చెల్లించాలా అని ఏడు సంవత్సరాల క్రితం పుస్తెలు తాడు తాకట్టు పెట్టి మరీ లక్షరూపాయిలు చెల్లించామని వాటికే వడ్డిలు కట్టలేపోతున్నామని ఇప్పటి అందిచని ఇళ్లు కు వడ్డి ఎక్కడినుండి తెచ్చి కట్టమంటారని వారిబాధను వ్యక్తపరిచారు. లబ్దిదారులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో కలసి మున్సిపల్ కమిషనర్ బి.రామును కలిసి మా ఇళ్లు మాకు అందజేయాలని ఇప్పటి వరకూ మేము కట్టవలసిన బ్యాకులోను వడ్డి ప్రభుత్వంమే చెల్లించాలని వారు కొరారు కమిషనర్ బి రాము మాట్లాడుతూ నేను ఇక్కడికి కొత్తగా ట్రాన్స్ ఫర్ మీద వచ్చానని వారం రోజుల్లో మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు

## మాజీ మంత్రి నారాయణపై ఎస్పీకి ఫిర్యాదు

**నెల్లూరు** మాజీ మంత్రి పొంగూరు నారాయణ అతని సోదరుడు పొంగూరు మణి లపై జిల్లా ఎస్పీ కార్యాలయంలో మణి సతీమణి కృష్ణప్రియ చేశారు. బావ మాజీ మంత్రి పొంగూరి నారాయణ, భర్త పొంగూరి మణి తనను వేధిస్తున్నారంటూ కృష్ణప్రియ ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న కృష్ణప్రియ భర్త పొంగూరు మణి అతని కుమారుడు ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి తన భార్య మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్టు ఈ ఆరోపణలని నిరాదరణమైన ఆరోపణ అంటూ వివరణ ఇచ్చారు. కొద్దిరోజుల క్రితం కృష్ణప్రియ హైదరాబాదులో కూడా ఇదే అంశంపై హల్చల్ చేసిన విషయం తెలిసిందే.

# తిరుపతి రాజధాని అవుతుంది

**- జోష్యం చెప్పిన తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్**

**తిరుపతి** తిరుపతి రాజధాని కావడం తధ్యమని, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఏనాడో తిరుపతి రాజధాని అవుతుందని కాలజ్ఞానం చెప్పారని తిరుపతి మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ స్పష్టం చేశారు. రాయలసీమకు కావలసింది రాళ్లు కావని రాజధాని అని అన్నారు.

రుపతిలో జరిగిన పార్లమెంటు ఉప ఎన్నికల్లో పూర్తి బాధ్యత జగన్మోహన్ రెడ్డి దేనని, కేంద్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. షర్మిలమ్మ రాష్ట్రానికి కాబోయే మహిళ ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ పార్టీకి దేవుడు పంపిన దూత అని కొనియాడారు. తాను ఇచ్చాపురం నుండి చిత్తూరు వరకు పర్యటించానని ప్రతి చోట మహిళలందరూ షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, అలాగే ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తిరుపతి

# నిరంతర సాధన తోనో క్రీడాకారులకు మంచి ఫలితాలు



**జగిత్యాల** క్రీడాకారులు నిరంతర సాధన తోనే మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ అసోసియేషన్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జగిత్యాల వర్తక సంఘం సంయుక్త కార్యదర్శి బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను సందర్శించిన జగిత్యాల పట్టణ అధ్యక్షులు బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రావు మాట్లాడుతూ నిరంతర సాధన వల్లనే క్రీడాకారులు మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ కోచింగ్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు,ఉపయోగపడుతుందన్నారు.

జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పెరు తీసుకురావలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల పిఈటీ రమ్య పాల్గొన్నారు.

## వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులను అధైర్య పడకుండా ప్రోత్సహించాలి



**జగిత్యాల** వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళను తప్పకుండా సందర్శించాలని, విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్ లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు, హాస్టళ్ళలో ఎం జరుగుతున్నది అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్ళీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని, అలా జరుగకుండా హాస్టల్స్ లో పిల్లలకు ఏదైనా సమస్య ఉంటె వార్డెన్లతో షేర్ చేసుకోవాలని, వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పట్టిన కేంద్ర నిధులు

**గుంటూరు** గత తొమ్మిదిన్నర సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో పురోగతి సాధించిందని,ప్రపంచంలో నే ఆర్థికంగా ప్రగతి సాధించిన దేశం భారతదేశమని గుంటూరు బీజేపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వల్లూరి జయప్రకాష్ నారాయణ అన్నారు.పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలని కృషి చేస్తున్నారని అన్నారు.ఏపీలో పేదలకు ఇంటి నిర్మాణం కలగా మిగిలిపోయిందని,కట్టిన ఇళ్ళు కూడా పేదలకు ఇచ్చే పరిస్థితి లేదని,జలజీవన్ మిషన్ క్రింద ప్రతి ఇంటికి మంచినీరు ఇచ్చే పధకానికి నిధులు ఇచ్చారని,వాటర్ బాడీ క్రింద 500 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటా యించిందని,కానీ ఆ నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వం ప్రక్కదారి పట్టించిందని అన్నారు.రాష్ట్రం డ్రగ్స్,గంజాయి, హత్య లు,దోపిడీల్లో అభివృద్ధి చెందిందని,గుంటూరు లో పూడికలు తీయని డ్రైనేజీలు ఉన్న పరిస్థితి నెలకొందని, చిల కలూరిపేట నుంచి వచ్చిన మంత్రి గుంటూరు ను అనారోగ్య గుంటూరు గా మార్చిందని అన్నారు.రాబోయే రోజుల్లో డయేరియా తో చనిపోయిన వ్యక్తులకు నష్ట పరిహారం అందజేయాలని లేకుంటే అన్ని పార్టీల తో కలిసి గుంటూరు జిల్లా లో ఆంధోళన చేస్తామని అన్నారు.

## పంట నష్టపరిహారం రైతు ఖాతాలో జమ చేయాలి



**దేవనకొండ** వర్షభావ పరిస్థితుల్లో ఖరీఫ్ రబీ సీజన్లో తీవ్రంగా దెబ్బతిన్న కరువు రైతుకు పంట నష్టపరిహారం వెంటనే వారి ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ ,రైతు సంఘం నాయకులు శ్రీరాములు, సీఐటీయూ మండల కార్యదర్శి అశోక్ లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు గత ఖరీఫ్ రబీ సీజన్లో నష్టపోయిన రైతంగాని ఆదుకోవాలని పంట నష్టపరిహారం రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ను ముట్టడి చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు అన్నమో రామచంద్ర అంటూ దీనంగా ఉండే పరిస్థితులు వచ్చాయని, అప్పుల పాలై బతుకు జీవుడా అంటూ వలసలు బతకాల్సిన పరిస్థితి వచ్చిన ప్రభుత్వాలు కనికరించడం లేదని వరుస కరువులతో అధిక పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయిన రైతును ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిహిస్తుందని ఈ పాపనికి పలితం గా కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని వారు పేర్కొన్నారు .ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత రైతుకు పంట నష్ట పరిహారం రావడం కష్టంగా మారుతుందని ఒకవేళ పాలకులు ఎన్నికల కోడ్ ను సాకుగా చూపించి రైతులకు పంట నష్ట పరిహారాన్ని ఎగ్గొట్టే చర్య చేపడితే ఎన్నికలలో దానికి తగ్గ ఫలితం కచ్చితంగా అనుభవిస్తారని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కరువు వలన తీవ్రంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటల కోసం వివిధ బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల రుణాలు రెండు లక్షల మేర మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు, కరువు నేపథ్యంలో 200 రోజులు పని కల్పించాలని, అదేవిధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యూసుఫ్ భాష,బడే సాబ్, పాండు ,బజారి, కె.పి రాముడు ,లక్ష్మిరెడ్డి, కుంకునూరు శ్రీనివాసులు మార్కండేయులు, నాగరాజు, లింగన్న,కౌలుట్ల, దేవనకొండ తేర్నేకల్లు కోటకొండ కుంకునూరు

## 19న టౌన్ హాల్లో యానాదుల సమస్యలపై
# గిరిజన చైతన్య వేదిక

**నెల్లూరు** ఏపీ గిరిజన యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో యానాదుల సమస్యలపై గిరిజన చైతన్య వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లాలోని యానాదులందు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ గిరిజన యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిన లక్ష్మి శేఖర్ పేర్కొన్నారు.నగరంలోని వెన్నెల కంటి రాఘవయ్య భవన్ లో మీడియాసమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా యానాదుల బ్రతుకుల్లో మార్పు రాలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా యానాదులను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారే తప్ప వారి అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదన్నారు. యానాదుల సమస్యలపై చైతన్యం తీసుకువచ్చేందుకు ఈనెల 19న నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో గిరిజన చైతన్య వేదికను ఏర్పాటుచేశామని, జిల్లాలోని యానాదులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ చైతన్య వేదికకు ప్రభుత్వ అధికారులు ,రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజనయానాదుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఏకుల సుబ్ర సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ చేవూరు సీనయ్య, ఉపాధ్యక్షులు ఇండ్ల రవి ,మహిళా అధ్యక్షులు లక్ష్మి, పాముల కామేశ్వరమ్మ గురునాథం, చందు,మాణికల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ వైభోగం



**తాడేపల్లిగూడెం** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు నిర్వహణలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోజరుగుతున్న ధర్మ ప్రచార మహోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామి వార్లు, అమ్మవార్లు భక్తులకు కళ్యాణమూర్తులుగాదివ్య దర్శనం ఇచ్చారు. ప్రఖ్యాత వేద పండితులు వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితులు అర్చక స్వాములు అక్కడ ఆలయంలో ఏ రీతిన స్వామి వారి కళ్యాణంనిర్వహిస్తారో అదే రీతిన ఇక్కడ తాడేపల్లిగూడెం ధర్మ ప్రచార మహోత్సవాలలోనూ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అత్యంత కనుల పండుగగా అంగరంగ వైభవంగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిదివ్య కళ్యాణ మహోత్సవం జరిగింది. చూడడానికి రెండు కళ్ళు చాలనంతగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వార్ల కళ్యాణ వైభోగం కనువిందు చేసింది. మంత్రి కొట్టు సత్యనారాయణ సతీమణి సాధనీకుమారి,తనయుడు, యూత్ లీడర్ కొట్టు విశాల్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, అప్పన రమేష్, పెదప్రోలు వెంకటభాస్కరాచార్యులు, నున్న శ్రీ రంగనాయకులు, స్వామి తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఈ కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు దేవస్థానం నుండి తీసుకువచ్చిన తీర్థప్రసాదాలను, స్వామివారి కళ్యాణం తలంబ్రాలను అందజేశారు.

## సంపద సృష్టిస్తున్న బీసీ కులాలకు బడ్జెట్ కేటాయింపులో అరకొర నిధులు

**– సామాజిక స్ఫూర్తికి విరుద్ధం.. బీసీ సేన నిప్పులు**

**హైదరాబాద్ :** బడ్జెట్ కేటాయింపులో అరకొర నిధులు కేటాయించడం సామాజిక స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ విమర్శించారు. విద్యానగర్ లోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మాది వాస్తవిక బడ్జెట్ అని చంకలు గుద్దుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి , 60 శాతం జనాభాగలబీసీలకుకేవలం ఎనిమిది వేల కోట్లు కేటాయిస్తే సరిపోతుందా ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి నియోజకవర్గం లో బీసీ డిక్లరేషన్ సభలోఅధికారంలోకి వస్తే ప్రతి ఏటా వార్షిక బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి 20 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్అకౌంట్ వార్షిక బడ్జెట్ కేవలం ఎనిమిది వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్న రాష్ట్ర ప్రభుత్వం , ఏడాదిపాటు బీసీల అభివృద్ధికి, బీసీ గురుకులాల భవన నిర్మాణాలకు ఏ మూలకు సరిపెపోదని రాష్ట్ర తక్షణమేరాష్ట్ర ప్రభుత్వం, ఉపకార వేతనాలు మరియు ఫీజు రియంబర్మెంట్ బకాయిలతోపాటు, ఇచ్చిన హామీ మేరకు 20 వేల కోట్ల అదనపు.బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కోటి రూపాయల నిధులతో పూలే భవన్ నిర్మించాలని కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానేహామీలతోనే బీసీల ఓట్లు లాక్కోవాలని చూస్తే వచ్చేపార్లమెంటు ఎన్నికల్లో బీసీలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కరాటే ఎతినే చెన్నయ్య,వెంకటేష్ యాదవ్,బాలస్వామి, సెలేటి వెంకటేష్,గొడుగు నర్సిములు, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీలు వస్తే ప్రతీ ఏటా నోటిఫికేషన్స్: మంత్రి బొత్స



**విజయవాడ :** ఉపాధ్యాయ నోటిఫికేషన్ ద్వారా నియామకాలు పూర్తి అయితే జీరో వేకెన్సి అవుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఖాళీలు వస్తే ప్రతీ ఏటా నోటిఫికేషన్లు జారీ చేస్తామని..ఇ-బ.జీజూ.ఐనీల.తిని/ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు దాఖలు చేయొచ్చునని తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏపీలో 6,100 ఖాళీలు మాత్రమే ఉన్నాయన్నారు.పార్లమెంటులో చెప్పిన ఖాళీల విషయం సత్యదూరమని, ఏపీ నుంచి ఖాళీల వివరాలు కేంద్రానికి ఇవ్వలేదంటూ పార్లమెంట్లో ఇచ్చిన సమాధానాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ తప్పు పట్టారు.

## అనర్హత పిటిషన్లపై స్పీకర్ వద్ద విచారణకు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు డుమ్మ




**అమరావతి :** అనర్హత పిటిషన్లపై స్పీకర్ వద్ద విచారణకు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు హాజరుకాలేదు. ఈ రోజు (సోమవారం) ఉదయం స్పీకర్ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ ఎమ్మెల్యేలుగా నోటీసులు అందించినప్పటికీవిచారణకు వెళ్లలేదు. వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. తాము వివిధ కారణాల దృష్ట్యా విచారణకు హాజరు కాలేకపోతున్నామని స్పీకర్కు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. తాము అనారోగ్యకారణాల దృష్ట్యా హాజరు కాలేకపోతున్నట్టు ఒకరిద్దరు లేఖలు రాశారు. కాగా వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలను ఉదయం పూట, టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు మధ్యాహ్నం పూట విచారణకు రావాలని స్పీకర్ నోటీసులు పంపించినవిషయం

## ఏయూలో ప్రారంభమైన ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతులు

**విశాఖపట్నం** విశాఖ వేదికగా ఏ.యు కెమికల్ ఇంజినీరింగ్ బ్లాక్ లో ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వ లనతో శిక్షణ తరగతులను ప్రారంభిం చారుర. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జెసీలు,13 జిల్లాల పార్లమెంటరీ, శాసనసభ నియోజక వర్గ ఏ.ఆర్.ఒలు పాల్గోన్నారు.

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించే దిశగా శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలియచేసారు. లోక్ సభ ఎన్నికలు నిర్వహించే ఏఆ ర్వోలకు, అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి ఏఆర్వోలు, ఆర్వోలకు వెరసి 300 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి..

**బుచ్చిరెడ్డిపాలెం :** బుచ్చిరెడ్డిపాలెం బిజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని నగర పంచాయతీలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు కోటి రూపాయల పైన వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మించామని మరి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. కానీ ప్రతిపక్షం ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి నగర పంచాయతీ అభివృద్ధి చెందడం లేదని మాట్లాడుతున్నారని వాళ్లు కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారని కళ్ళు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ఒక్కోసారి వాళ్లు మాట్లాడే మాటలు వింటుంటే చాలా బాధగా అనిపిస్తుందని చైర్ పర్సన్ సుప్రజా మురళి వాపోయారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని, గెలిపించుకుని, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మంత్రిగా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వైసిపి మండల అధ్యక్షులు, చెర్లో సతీష్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మల్లారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జు?నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసు లు రెడ్డి, మోర్ల మురళి, యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**– మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు**

**– మార్చి 18 నుండి 30 వరకు పది పరీక్షలు**

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**పాడేరు** ఇంటర్మీడియేట్, పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో ఇంటర్మీడియేట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 వతరగతికి 65 పరీక్షా కేంద్రాలు ఇంటర్మీడియేట్ 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతం చేయాలని స్పష్టం చేసారు.

**పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు :** పది పరీక్షలకు 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10,986 మంది విద్యార్దులు రెగ్యులర్ గాను, 955 మంది విద్యార్ధులు ప్రైవేటు గాను మొత్తం 11,941 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. 65 మంది చీఫ్ సూపరింటెంట్లను, 563 మంది ఇన్విజిలేటర్లను,5 ఫ్లైయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు. 22 పోలిస్ స్టేషన్లలో పరీక్షా పత్రాలను భద్రపరచాలని చెప్పారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసారు.

**ఇంటర్ పరీక్షలకు 27 కేంద్రాలు :** మార్చి 1 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలకు 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.14611 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. జనరల్ 12054 మంది, ఒకేషనల్ 2557 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. 27 మంది పరీక్షా కేంద్రాలలో 27 మంది చీఫ్ సూపరింటెంట్లను, 610 మంది ఇన్విజిలేటర్లను రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ ను నియమించారని చెప్పారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సదుపాయాలు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో 144 సెక్షలను అమలు లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించి అవసరమైతే వైద్య సేవలు అందించాలని చెప్పారు. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో బస్సులు నడపాలని ఆర్ టిసి అధికారులను ఆదేశించారు. ఎంపిడి ఓలు పరీక్షలను పర్యవేక్షించాలని, మహిళా పోలీసుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, పరీక్షల సహాయ సంచాలకులు వినయ్ మోహనరావు, డి. ఐ. ఇ. ఓ . అప్పలరాము, డి.పి. ఓ, కొండల రావు, డి. టి. ఓ, ఎస్. లీలా ప్రసాద్, పాడేరు సి. ఐ. డి. నవీన్ కుమార్, ఎస్టీ ఓ కృపారావు, పబ్లిక్ ట్రాన్స్పోర్టు విభాగం సూపరిండెంట్ ఎస్. అప్పారావు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేపట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



**పరవాడ** పరవాడ మండలంలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో సర్వేనెంబర్ 11 లో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని తవ్వకాలు చేపట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జెడ్ ఎం, మంత్రి అమర్నాథ్లు అక్రమ తవ్వకాలను ప్రోత్సహించి ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమని ఇలా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం అక్రమ గ్రావల్ తవ్వకాలకు పాల్పడిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఐఐసీ అధికారులు,మంత్రి కలిసి ఈ విధంగా అక్రమ తవ్వకాలకు పాల్పడడం దుర్మార్గమని ఆరోపించారు ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన మంత్రి, ఏపీఐఐసీ వాళ్లు ఈ విధంగా అక్రమ తవ్వకాలను ప్రోత్సహించడం అన్యాయమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేసి వారిపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ మతోన్మాద
# విధానాలను ప్రతి ఘటిద్దాం

**– ఫిబ్రవరి16 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**– సిఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్**




**జగిత్యాల :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిగతించాలని సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపు నిచ్చారు.సోమవారం సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె – గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని గోడ పత్రికలు విడుదల చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దా మన్నారు. కార్పొరేట్ విధానాలను ధిక్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 2024 ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె గ్రామీణ బంధు అన్ని కార్మికుల రంగాలను కలుపుకొని జయప్రదం చేయాలని కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలన్నారు.మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని మాటలను మర్చిపోయారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింప జేయాలని, ప్రతి వ్యక్తికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజువారి వేతనం 600 తగ్గకుండా నిర్ణయించి ఇవ్వాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఉప్పుహ్యాయులకు సిపిఎఫ్ రద్దుచేసి పాత పెన్షన్ ఓపీఎస్ పునరుద్ధరణ వ్యతిరేకిస్తున్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పే కమిషనర్ నియమించకుండా జాప్యం చేస్తున్నదని ఆరోపిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి తిరిగి యధావిధిగా పాత కార్మిక చట్టాలను అమలు చేయలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి స్కీమ్స్ అన్నిటిని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్.ఇందూరి సులోచన, నాయకులు చంద్రయ్య,బి.శేఖర్, సలీం, హరీష్, మహ్మద్, లక్ష్మణ్,కె.వికాస్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే రెచ్చిపోయిన పిల్లల కిడ్నాప్ గ్యాంగ్

**మహబూబాబాద్ :** పట్టణంలో పట్టపగలే పిల్లల కిడ్నాప్ గ్యాంగ్ రెచ్చిపోయింది. పిల్లలను స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళ్లే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి ఏడేళ్ల చిన్నారి మూతికి చేయి అడ్డు పెట్టి కిడ్నాప్కు యత్నించాడు. దీన్ని గమనించిన స్థానికులు ఆ వ్యక్తిని పట్టుకుని.. దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కిడ్నాప్కు యత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. దీంతో స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో
# లోపాయకారి ఒప్పందం

**– సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**నల్గొండ :** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నల్గొండలో మీడియా తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే మేమే తరిమామని, ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందన్నారు. కృష్ణా జలాల సాధన కోసం రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ సభ నిర్వహించనుందని.. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాల నుంచి ప్రజలు భారీగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

## సీట్లతో ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణస్వీకారం చేస్తారు...

**– ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో 60 మంది టిడిపిని వీడి వైసిపి తీర్థం..**

**– ప్రతిపక్షం కళ్ళు తెరిచి చూస్తే నగర పంచాయతీ అభివృద్ధి కనిపిస్తుంది..**

**– కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి..**

**బుచ్చిరెడ్డిపాలెం :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిప్రవేశపెట్టిన సంక్షేమాలు అభివృద్ధి తిరిగి వైసిపినీ అధికారంలోకితీసుకు రాబోతుందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బుచ్చిరెడ్డిపాలెం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో నగర పంచాయతీగా మార్చిన ఘనత వైసీపీ పార్టీకే దక్కుతుందన్నారు.

దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వనని సంక్షేమ పథకాలనుజగన్మోహన్ రెడ్డి ఇచ్చారన్నారు. అంతేకాక రాబోయే రోజుల్లో ఎంతమంది కలిసి వచ్చిన తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని జోష్యం చెప్పారు. టిడిపి జనసేనలో పొత్తులతో వస్తే 117 సీట్లను, పొత్తుతో రాకపోతే 130.సీట్లను కచ్చితంగా గెలుస్తామన్నారు. అంతేకాక పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో వైసీపీ నాయకులు రెండు చీలికలుగా విడిపోయి ఉన్నారని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. తన పతనాన్ని కోరుకున్న వారి పతనం మొదలైంది అన్నారు.అయితే దేవుని ఆశీర్వాదం తనకు ఉందని తనను పతనం చేయాలనుకున్న వారే పతనమవుతారని తెలిపారు.

టిడిపి నుంచి 60 మంది వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.. నగర పంచాయతీలోని 18 వ వార్డు లో టిడిపి పార్టీకి సంబంధించిన 60 మంది, 18 వ వార్డు వైసిపి కౌన్సిలర్ మోర్ల జయంతి భరత్ కుమార్ మరియు మేనకూరి సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకోవడం జరిగింది. పార్టీలోకి వచ్చిన కొత్తవారికి మంచి ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని ప్రసన్న తెలిపారు.కళ్ళు తెరిచి చూస్తే నగర పంచాయతీ అభివృద్ధి కనబడుతుంది..

## విశాఖనుంచి పోటలో వుంటా

**– కే ఏ పాల్**

**విశాఖపట్నం** విశాఖ ఎంపి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు కేఏపాల్ ప్రకటించారు.విశాఖ భీమిలి తగరపువలస ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కె ఏ పాల్ మాట్లాడుతూ బీజేపీ లో ఉన్న పెద్ద పెద్ద నాయకులే భయంతో, భక్తితో నా దగ్గరకు వస్తున్నారని, అమెరికా వెళ్లి స్పీచ్ ఇస్తే 15 కోట్లు నాకు ఇస్తారని, గెలిచాక ఉచిత విద్య, వైద్యం కల్పిస్తామని, సంవత్సరానికి ఒక్కో వార్డుకు కోటి రూపాయలు ఖర్చు చేస్తా అని తెలిపారు.

ప్రజాప్రశ్న



# అసెంబ్లీలో జల జగడం

జగన్‌తో ఉన్న రహస్య ఒప్పందం కారణంగానే అప్పటి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుకు సహకరించిందని ఆరోపించారు.

### అభ్యంతరం చెప్పాల్సి ఉంటుందని కేసీఆర్ హాజరు కాలేదా

రాయలసీమ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ జరుగుతున్న సమయంలోనే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రులతో అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలనుకుందని దీనికి హాజరైతే ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పాల్సి ఉంటుంది కాబట్టి కేసీఆర్ ఈ మీటింగ్‌కు హాజరుకాలేదన్నారు. ఆగస్టు 10, 2020 న ప్రాజెక్టుకు టెండర్లు ఫైనలైజ్ అయ్యాయని అంతకంటే ముందే అపెక్స్ కమిటీ సమావేశం జరగాల్సి ఉన్నా కేసీఆర్ గైర్హాజరీ వల్ల అది జరగలేదని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేందుకు జగన్ మోహనరెడ్డికి సహకరించారన్నారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్నందున సమావేశాన్ని 20వ తేదీ జరపాలని కేసీఆర్ కేంద్రానికి లేఖ రాశారని ఇదంతా ఏపీ ప్రభుత్వంతో ముందస్తు ఒప్పందంలో భాగమేనని ఆరోపించారు.

### ప్రభుత్వం ఆరోపణలు ఖండించిన హరీష్

మంత్రుల ముప్పేట దాడిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఎదుర్కొన్నారు. ఒకరి తర్వాత ఒకరు మంత్రులు ఆరోపణలు సంధిస్తున్నా ఆయనొక్కరే సమాధానం ఇచ్చారు. పోతిరెడ్డిపాడు కాలువ వెడల్పు చేస్తున్నప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్లంతా అసెంబ్లీలోనే ఉన్నారని.. అప్పుడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాజెక్టుపై కేంద్రానికి ఫిర్యాదు చేశామని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసి ప్రాజెక్టుపై స్టే తీసుకొచ్చామని వాదించారు.

# బలపరీక్షలో నెగ్గిన నితీశ్ సర్కార్

ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎన్డీఏ కూటమిలోకి జంప్ కాకుండా ఆ పార్టీ జాగ్రత్తపడింది. హైదరాబాద్ కేంద్రంగా రిసార్ట్ రాజకీయాలు నడిపింది. అటు బీజేపీ నేత నిత్యానంద్ రాయ్ కూడా 78 మంది ఎమ్మెల్యేలను పట్నాలోని ఓ హోటల్‌లో ఉంచారు. నితీశ్ కుమార్ జేడీయూ పార్టీ 40 మంది ఎమ్మెల్యేలను మరో హోటల్‌లో ఉంచి జాగ్రత్తగా కాపాడుకుంది. అంతకు ముందు రోజు జేడీయూ నేతృత్వంలో జరిగిన ఎమ్మెల్యేల సమావేశానికి ముగ్గురు నలుగురు హాజరు కాకపోవడం ఉత్కంఠ పెంచింది. ఎన్డీఏ, జేడీయూ కూటమి బలపరీక్ష నెగ్గదంటూ అటు కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు తెగేసి చెప్పాయి. కానీ బీజేపీ, జేడీయూ మంతనాలు జరిపి ఆ ఎమ్మెల్యేలనూ అసెంబ్లీ వరకు రప్పించింది. తమకు అనుకూలంగా ఓట్లు వేసేలా వ్యూహాలు రచించింది.

### తేజస్వీ యాదవ్‌పై నితీశ్‌పై ఫైర్..

బల పరీక్ష నెగ్గిన తరవాత ముఖ్యమంతి నితీశ్ కుమార్ మహాఘట్‌బంధన్ కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ హయాంలో జరిగిన అవినీతిపై ప్రస్తుత జేడీయూ కూటమి కచ్చితంగా విచారణ చేపడుతుందని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రతి వర్గం సంక్షేమం కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. ఆర్జేడీ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా వాటన్నింటినీ పట్టించుకోలేదని మండి పడ్డారు. అప్పుడు ఏం చేశారంటూ తేజస్వీ యాదవ్‌ని ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. కేవలం డబ్బులు సంపాదించుకోడం తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు.

# నేడు ఢిల్లీ ముట్టడికి లక్షలాదిగా రైతులు

గ్రూపులుగా విడిపోయి ర్యాలీలు చేపట్టారు. నేడు ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించేందుకు వారు సిద్ధమవుతున్నారు. గతంలో కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ వారు పట్టుబడుతున్నారు. సంయుక్త్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సహా 200 రైతుల సంఘాలు నేడు ఢిల్లీ ఛలో మార్చ్ కు పిలుపునిచ్చాయి. దీంతో మరోసారి దేశ రాజధాని రైతుల ఆందోళనలతో వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే రైతుల్ని అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రైతు సమస్యలపై చర్చించేందుకు కేంద్రం సీరియస్ గా ప్రయత్నించకపోవడంతో ఈ ధర్నాకు మంచి స్పందన వస్తోంది. రైతు సంఘాల ఢిల్లీ ఛలో మార్చ్ నేపథ్యంలో పోలీసులు, పారామిలటరీ సిబ్బందిని భారీగా మోహరించారు. భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి రైతుల్ని అడ్డుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అయితే గతంలోనూ ఇలాంటి ప్రయత్నాలు ఎన్ని చేసినా రైతులు రాజధానిలోకి ప్రవేశించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఎర్రకోట వరకూ వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఈసారి సెక్షన్ 144 అమలు చేసి వీరిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఢిల్లీ చలో' మార్చ్‌లో నిరసనకారులు నగరంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు సింగూ, టిక్రి, ఘాజీపూర్‌లోని దేశ రాజధాని సరిహద్దులను కోటలుగా మార్చారు.

# జగన్ ఆపరేషన్ అపోజిషన్

చేస్తన్న ఆలస్యం పైన టీడీపీలో అనుమానాలు పెరుగుతున్నాయి.

### ఏపీ సమీకరణాలు

పొత్తులో భాగంగా టీడీపీతో బీజేపీ కలిసినా..మూడో సారి అధికారంలోకి వచ్చినా బీజేపీకి లోక్ సభ లో ఎవరి మద్దతు అవసరం రాకపోవచ్చు. రాజ్యసభలో మద్దతు అవసరం. రాజ్యసభలో వైసీపీ సీట్ల సంఖ్య 11కు చేరుతుంది. టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోవటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. బీజేపీ నాన్చుడు ధోరణితో సీట్ల వ్యవహారం పైన సమయం గడిచిపోతోంది. అటు వైసీపీ అభ్యర్దులు ప్రచారం ప్రారంభించారు. ఇక్కడ మూడు పార్టీల మధ్య క్షేత్ర స్థాయిలో సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. అది అసలు సమస్య కాబోతోంది. జగన్ పథకాలు ఇప్పటికే ప్రజల్లో అమలవుతున్నాయి. ఈ సారి సంక్షేమమే ప్రధాన ఎన్నికల అజెండాగా మారబోతోంది.టీడీపీ ప్రకటించిన సంక్షేమానికి ప్రచారం అవసరం. కానీ, సమయం తక్కువగా ఉంది.

### కలిసొచ్చేదెవరికి

బీజేపీతో పొత్తు కారణంగా ఆ పార్టీని వ్యతిరేకించే కొన్ని వర్గాలు జగన్ కు మరింత దగ్గరయ్యే అవకాశం ఉంది. జగన్ ఎన్నికల వరాలు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని రకాలుగా చంద్రబాబు , పవన్ డైలమాలో ఉన్నారు. వీరిద్దరి నిర్ణయాల కోసం కేడర్ వేచి చూస్తోంది. రానున్న రోజుల్లోనూ ఈ రెండు పార్టీలను మరింత ఆత్మరక్షణలోకి నెట్టే వ్యూహాలతోనే జగన్ ముందుకు వెళ్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ రాజకీయం మరింత ఆసక్తి కరంగా మారుతోంది.

# కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించడం లేదు

టీఎంసీలే క్లెయిమ్ చేశారు. ఇప్పుడు 50 శాతం కావాలని అడుగుతున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ వైఎస్ హయాంలో 44 వేల క్యూసెక్కులను 2020లో ఏపీ సీఎం జగన్ 90 వేలకు పెంచారు. అయినా అప్పటి కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదు.' అంటూ ఉత్తమ్ వ్యాఖ్యానించారు. అంతకుముందు 'కృష్ణా ప్రాజెక్టులపై వాస్తవాలు.. బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలు' పేరుతో ప్రభుత్వం నోట్ విడుదల చేసింది. గతంలో కేసీఆర్ పాలనలో తప్పుడు విధానాలే.. ఇప్పుడు తెలంగాణ శాపాలయ్యాయని పేర్కొంది. గత ప్రభుత్వ నిర్ణయాలతో జరిగిన జల దోపిడీని అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్ అన్నారు. 'ఎన్నికల రోజున ఏపీ ప్రభుత్వం నాగార్జున సాగర్ పైకి పోలీసులను పంపింది. రోజుకు 3 టీఎంసీల నీటిని అక్రమంగా తరలించుకుపోయింది. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు. రాష్ట్ర ప్రజలకు అపోహలు కలిగేలా కొందరు మాట్లాడుతున్నారు.' అని విమర్శించారు.

### కేసీఆర్ ను జగన్ పొగిడారు

నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ పాలకులది అసమర్థతో.. అవగాహన లోపమో అర్థం కావడం లేదని మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు గత ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఢిల్లీ వెళ్లి 512.299 టీఎసీలకు ఒప్పుకొన్నారు. ఆ కేటాయింపును ఏపీ ప్రభుత్వం శాశ్వతం చేస్తోంది. కృష్ణా జలాల్లో 70 శాతం హక్కులు పొందేందుకు తెలంగాణకు అర్హత ఉంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి స్వతంత్ర భారతంలో ఎప్పుడూ జరగలేదు. ఏపీ సీఎం జగన్, కేసీఆర్ గంటల తరబడి మాట్లాడుకున్నారు. కలిసి బిర్యానీలు తిన్నారు. కేసీఆర్ గొప్పవారని ఏపీ అసెంబ్లీలో జగన్ పొగిడారు. తెలంగాణ జలాలను సైతం ఇస్తున్నారు. 2020 మే 5న ఏపీ ప్రభుత్వం 203 జీవో ఇచ్చి రోజుకు 3 టీఎంసీల నీరు తరలించాలని నిర్ణయించింది. 797 అడుగుల వద్ద నీటి తరలింపు జీవో ఇచ్చింది. రాయలసీమ లిఫ్ట్ పూర్తైతే రోజుకు 8 టీఎంసీల నీటిని ఏపీ తరలిస్తోంది. ఆ లిఫ్ట్ టెండర్లు పూర్తయ్యాకే కేసీఆర్ కేంద్రానికి లేఖ రాసి పరోక్షంగా సహకరించారు. కావాలనే ఆయన అపెక్స్ కౌన్సిల్ భేటీకి హాజరు కాలేదు. అప్పుడు సమావేశానికి వెళ్లి అభ్యంతరం తెలిపితే రాయలసీమ లిఫ్ట్ ఆగేది. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. 2013లోనే ప్రాజెక్ట్ పనులు మొదలైనా ఇప్పటికీ పూర్తి చేయలేదు. ప్రాజెక్టుల అప్పగింతపై కాంగ్రెస్ సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కేసీఆర్ క్షమాపణ చెప్పాలి' అని ఉత్తమ్ అన్నారు

# తెలంగాణలో హుక్కా నిషేధం

కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అందులోనూ ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న హుక్కా సెంటర్లను బ్యాన్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలోనూ బిల్లు ప్రవేశ పెట్టగా దానికి ఆమోదం కూడా వచ్చింది.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో హుక్కా సెంటర్లపై నిషేధానికి సంబంధించి సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ అమెండ్‌మెంట్ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు సభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లుపై ఎలాంటి చర్చలేకుండానే సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మేరకు ఈ బిల్లు పాస్ అయినట్టుగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. ఈ బిల్లు పాసవటంతో ఇక నుంచి తెలంగాణలో హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి రానుంది. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమంటూ వివరించారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హుక్కాలో బొగ్గు ఉపయోగించడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుందని దీన్ని సేవించే వారితో పాటు, చుట్టుపక్కల వారికి కూడా చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని హుక్కా సెంటర్లపై నిషేధం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి భావించినట్టు శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేల బదిలీ పేరుతో సీఎం జగన్ కొత్త పథకం

రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం కానీయం. కేసుల మాఫీ కోసం సీఎం కేంద్రం ముందు తల వంచారు.' అంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### అందరినీ మోసం చేశారు

సీఎం జగన్ పాలనలో అన్నీ వర్గాలను మోసం చేశారని వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను మాయ చేసి జీపీఎస్ తెచ్చారని లోకేశ్ మండిపడ్డారు. సీఎం జగన్ తాగేది ప్రజల రక్తమని మద్యం ద్వారా ఏడాదికి రూ.9 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.45 వేల కోట్లు మింగేశారని ఆరోపించారు. 'జగన్ బ్లూ బటన్ నొక్కి రూ.10 అకౌంట్లో వేస్తే రెడ్ బటన్ నొక్కి రూ.100 లాగేస్తున్నారు. కరెంట్ ఛార్జీలు, చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీలు పెంచి జనం జేబులు గుల్ల చేస్తున్నారు. అవకాశం ఇస్తే గాలిపై కూడా పన్ను వేస్తారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలను పీడిస్తున్నారు.' అంటూ ధ్వజమెత్తారు.

### రాబోయేది సంక్షేమ ప్రభుత్వం

వచ్చే ఎన్నికల్లో రాబోయేది టీడీపీ - జనసేన ప్రభుత్వమని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలోనే దీపం కనెక్షన్లు, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర నేపథ్యంలో 3,132 కి.మీలు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని అన్నారు. ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పాఠశాలలు వెళ్లే పిల్లలకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ పోలీస్ శాఖలో భారీ బదిలీలు

ఉన్నతాధికారులను బదిలీ చేసింది. తాజాగా పోలీసు శాఖలో దాదాపు 150 మంది అధికారులు బదిలీ అయ్యారు. 110 మంది డీఎస్పీలను హోంశాఖ బదిలీ చేసింది. వారితో పాటు ఐదుగురు నాన్ క్యాడర్ ఎస్పీలు, 39 మంది అదనపు ఎస్పీలను సైతం వేరే స్థానానికి ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు సోమవారం రాత్రి తెలంగాణ డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐపీఎస్ అధికారులను కూడా బదిలీ చేసింది. రాష్ట్ర పోలీస్ శాఖలో ఉన్నత స్థానాల్లో ఉన్న 12 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-2 ఐజీగా సుధీర్‌బాబు బదిలీ అయ్యారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు స్థానంలో తరుణ్ జోషిని నియమితులయ్యారు. డిప్యూజీ ఐజీ శ్రీనివాసులను రామగుండం కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఎల్ఎస్ చౌహాన్ ను జోగులాంబ జోన్ 7 డీఐజీగా నియమించింది. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా జోయల్ డేవిస్‌కు పోస్టింగ్ ఇవ్వగా, కే నారాయణ్ నాయక్ కు సీఐడీ డీఐజీగా బాధ్యతలు అప్పగించారు.

### 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

- రాచకొండ సీపీగా తరుణ్ జోషి
- మల్టీజోన్-2 ఐజీగా రాచకొండ సీపీగా ఉన్న సుధీర్‌బాబు బదిలీ
- రామగుండం కమిషనర్‌గా శ్రీనివాసులు
- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా జోయల్ డేవిస్
- సీఐడీ డీఐజీగా నారాయణ నాయక్
- హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సాధన రష్మి పెరుమాళ
- సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా ఉదయ్ కుమార్
- ఈస్ట్ జోన్ డీసీపీగా గిరిధర్
- ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా అపూర్వరావు
- తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా డి. మురళీధర్

# అసెంబ్లీలో సింగిల్ హ్యాండ్ హరీశ్

సంబంధించి కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాలు %డ% అబద్ధాలన్నింటినీ ఆయన దీటుగా ఎదుర్కొన్నారు. నేటి ఛలో నల్గొండకు సరైన సందర్భాన్ని సెట్ చేశారు. నేడు నల్గొండలో కేసీఆర్ తన అసమానమైన శైలిలో కాంగ్రెస్ చేస్తున్న అబద్ధాలు, దుష్ప్రచారాలకు తూట్లు పొడవబోతున్నారు" అని కేటీఆర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అదే సమయంలో నేడు (ఫిబ్రవరి 12) మధ్యాహ్నం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్ లోనే ఉందని, ఆయన తెలుగులో మాట్లాడకుండా ఇంగ్లీష్ మాట్లాడారని అన్నారు. ఆయన మాట్లాడేది తమకే అర్థం కావడం లేదని ఇక తెలంగాణ ప్రజలకు ఏం అర్థం అవుతుందని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణ అసెంబ్లీలో వైఎస్ జగన్ స్పీచ్

ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ప్రదర్శించింది. 'తెలంగాణ నుంచి వాళ్లు నీళ్లు కిందకి వదులుతే తప్పా, మనకు నీళ్లు రాని పరిస్థితి ఉంది. ఆ పరిస్థితి ఉందనే కేసీఆర్.. ఓ అడుగు ముందుకేసి తెలంగాణ నుంచి నీళ్లు తీసుకునేందుకు అంగీకరించారు. మొత్తం 8 జిల్లాలు.. అందులో రాయలసీమకు సంబంధించిన 4 జిల్లాలు ఉన్నాయి. ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా నుంచి పశ్చిమ గోదావరి వరకు కృష్ణా ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. మనం రిక్వెస్ట్ చేయగా తెలంగాణ నుంచి ఏపీ వాళు నీళ్లు తీసుకునేందుకు కేసీఆర్ ఒప్పుకున్నారని' ఏపీ సీఎం జగన్ గతంలో మాట్లాడిన విషయాన్ని సభలో ప్రదర్శించారు. మన నీళ్లు ఏపీకి ఇచ్చినందుకు సీఎం జగన్ అప్పటి సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు చెప్పారని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. మనకు రావాల్సిన కృష్ణా జలాలను కేసీఆర్ ఏకపక్షంగా ఏపీకి ఇచ్చేసి, రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆరోపించారు.

### అవి గోదావరి జలాలు కాదు..

గోదావరి జలాల గురించి ఏపీ సీఎం జగన్ మాట్లాడిన విషయాలను కృష్ణా జలాలుగా చిత్రీకరించి సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అయితే మంత్రి ఉత్తమ్ స్పందించి అది కృష్ణా జలాల విషయమని క్లారిటీ ఇచ్చారు.

కృష్ణా ఆయకట్టు అని సీఎం జగన్ స్పష్టంగా చెప్పారని, అంటే కృష్ణా నదీ జలాలను తెలంగాణ నుంచి ఏపీకి ఏకపక్షంగా ఇచ్చేశారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాలు ఏపీ నేతలు తీసుకెళ్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందన్నారు. కనుక ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు.

### ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందన్న హరీష్ రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కృష్ణా నదీ జలాలలపై మంత్రి ఉత్తమ్ చేసిన ఆరోపణలపై అభ్యంతరం తెలిపారు. నల్గొండలో ఈ నెల 13న బీఆర్ఎస్ సభ పెట్టడంతోనే.. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ పూర్తిగా అసత్యమైన ప్రజెంటేషన్ ఇచ్చారని, సభను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ మండిపడ్డారు. ఓ ప్రముఖ మీడియా సంస్థ తయారుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని విమర్శలు వస్తున్నాయి.

# ధర్పల్లి లో ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల దైవము మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ధర్పల్లి లో గల పద్మశాలి సంఘంలో మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పూజలు అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు, అనంతరం స్వామివారి చిత్రపటానికి డోలారోహణము నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వారందరికీ అనంతరం అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, పద్మశాలి మండల అధ్యక్షులు చిలుక రాజేశ్వర్, గ్రామ సంఘం అధ్యక్షులు పాము నారాయణ, ఉపాధ్యక్షులు, దువ్వ భూమేశ్వర్, కార్యదర్శి క్యాదరి నారాయణ ,,కోశాధికారి డాక్టర్ అంకం ఆనంద్ కుమార్ ,ఉప కార్యదర్శి ఇంజాపురం మహేందర్, పంచ సభ్యులు బిల్ల నవీన్, లోకం విష్ణు ,వెల్దుర్తి రవికుమార్ ,చాట్ల రవి ,కస్తూరి తిరుపతి ,చాట్ల స్వామి, గుండుకా శంకర్ ,బిల్లా పురుషోత్తం, జక్కుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్.ఆర్.భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు



ఇందల్వాయి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి నడిపల్లి గ్రామంలోని శివలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి జన్మదినం సందర్భంగా పి.హెచ్.ఆర్. కన్వెన్షన్ లో ప్రభుత్వ ఆసుపత్రి వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్త దానం చేశారు. 60 ఏండ్ల రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన షష్టిపూర్తి సంచిక ను ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి ఆవిష్కరించారు. ధర్మారం లోని పీ యచ్ ఆర్ కన్వెన్షన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. భూపతి రెడ్డి వినోదిని రెడ్డి దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని సిరికొండ మండలం మహిళ సమాఖ్య సబ్యులకు 4 కోట్ల 80 లక్షల రూ.ల చెక్కుని పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. 60వ జన్మదినం సందర్భంగా ప్రేమ అభిమానం తో శుభాకాంక్షలు తెలియచేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యసభకు వైసీపీ నామినేషన్లు

**విజయవాడ :** వైసీపీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి, గొల్ల బాబురావు.. అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ, రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఈ ముగ్గురు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. వీరికి సీఎం బీఫాం అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా జగన్ పార్లమెంట్ మెట్లు ఎక్కించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికీ అవకాశం కలిపిస్తున్నారని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశంతో ముగ్గురం కూడా విజయం సాధిస్తామని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు అందరు కోరుకుంటున్నారని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.గొల్ల బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అశీసులతో తాము నామినేషన్ వేసామన్నారు. సమ సమాజం కోసం ఎంత వరకు వెళ్లాలన్నది జగన్ కి మాత్రం సాధ్యమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేశారని చెప్పారు. తనలాంటి సామాన్య వ్యక్తులను రాజ్యసభకి పంపిస్తున్న ఘనత జగన్ కి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 సీట్లని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుకి, సీఎం జగన్ కి చాలా తేడా ఉంటుంది.. గతంలో చంద్రబాబు ఎస్సీలకు చాలా మందికి అవకాశం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు సొంత వర్గం అయిన కనకమేడలని రాజ్యసభకి పంపించారని.. కానీ జగన్ మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మేడా రఘునాధ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్ కి ధన్యవాదాలు తెలిపారు. తాము కష్టపడి ప్రజల కోసం పనిచేస్తాం.. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు.

# డిప్యూటీ సీఎం... రాజ్యాంగ విరుద్ధమేమి కాదు

**న్యూఢిల్లీ :** డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పదవి రాజ్యాంగంలో లేనప్పటికీ.. ఎలాంటి నిబంధనను ఉల్లంఘించలేదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ విధంగా డిప్యూటీ సీఎం పదవిని రద్దు చేయాలంటూ దాఖలైన పిల్‌ను కోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగంలో డిప్యూటీ సీఎం పదవి ప్రస్తావన లేకపోయినా.. న్యాయస్థానం, అయితే ఈ పదవిలో అధికార పార్టీ లేదా ఏ కూటమి పార్టీ నాయకుడిని నియమించడం చట్ట విరుద్ధం కాదని తెలిపింది.

ఇక, డిప్యూటీ సీఎం అంటే ఎమ్మెల్యే, మంత్రి అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అధికార పార్టీ నాయకుడైనా.. కూటమి పార్టీకైనా గౌరవం దక్కేలా ఆయన్ను డిప్యూటీ సీఎం అంటారు అని సుప్రీం కోర్టు తెలిపింది. చాలా రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రులను నియమించే సంప్రదాయం కొనసాగుతోంది.. దీన్ని బట్టి పార్టీలు తమ సీనియర్ నేతలకు కాస్త గౌరవం ఇస్తున్నాయి.. డిప్యూటీ సీఎం పదవి కూడా ఇతర మంత్రుల మాదిరిగానే కేబినెట్ సమావేశాల్లో పాల్గొంటారని, వారి అధినేత సీఎం అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.అయితే, చాలా రాష్ట్రాలు ఈ తప్పుడు సంప్రదాయాన్ని ప్రారంభించాయని పిటిషనర్ న్యాయవాది అన్నారు. రాజ్యాంగంలో డిప్యూటీ సీఎం లాంటి పదవి లేదు.. అయినా నేతలకు ఈ పదవి ఇస్తున్నారు.. ఈ నియామకాలు తప్పని న్యాయవాది తెలిపారు. అంతే, కాకుండా ఇలాంటి నియామకాలు మంత్రుల మధ్య సమానత్వానికి కూడా విరుద్ధమన్నారు.



# మహేశ్ సరసన ఇండోనేషియా బ్యూటీ

మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది.చెల్సియా గురించి చెప్పాలంటే ఆమె జకార్తాలో చదువు పూర్తి చేసి 2013లో హాలీవుడ్ ఫిల్మ్ 'రి÷-రెన్'తో వెండితెరకు పరిచయం అయింది. తర్వాత 'స్ట్రీట్ సొసైటీ', 'హెడ్‌షాట్', 'మే ది డెవిల్ టేక్ యు' తదితర సినిమాలతో మంచి గుర్తింపు పొందింది. మరోవైపు, మార్వెల్ సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం క్రిస్ హెమ్స్‌వర్త్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నారని కథనాలు వస్తున్నాయి. వీటిలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.

# షాడో ఇమేజ్ కాదు..దమ్ముంటే నేరుగా రాయండి

## విమర్శకులకు హరీష్ శంకర్ సవాల్



షాడో ఇమేజ్ పెట్టి కాదు.. దమ్ముంటే నా ఫొటో వేసి.. నిర్మాత ఇంట్లో మద్యం తాగాడని రాయ్.. అంటూ బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ÷ర్ అయ్యారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఈగల్' మూవీ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ శంకర్ అతిథిగా హాజరయ్యారు. 'ఈగల్' సినిమాపై వస్తున్న ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. తనపై లేనిపోని వార్తలు రాస్తున్న వారిపై ఆయన ఫైర్ అయ్యారు. మేము ఏ పొలిటికల్ అజెండా లేకుండా సినిమాలు తీయాలి. సినిమా అంటే ఒకటి కళాత్మకం.. రెండోది వ్యాపారం. నా సినిమా అన్ని పార్టీల వాళ్లు చూడాలని కోరుకుంటా. ఒక వర్గాన్ని దూరం చేసుకోవాలనే ఆలోచన నాకు ఎందుకు ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు కూడా నా గురించి చెప్పారు. 'మీరు సినిమా డైరెక్టర్. జనసేనకు సంబంధించి కానీ, వేరే ఇతరత్రా విషయాలలో కానీ మీరు రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు'ని స్టిక్ట్‌గ్రా చెప్పారు. మేము ఏ సినిమా చేస్తున్నా.. హౌస్‌ఫుల్ అవ్వాలని అనుకుంటాం. మాకు ఎటువంటి అజెండాలు ఉండవు. కార్తిక్ రెండో సినిమా చేసుకుంటున్నాడు. మేము ఉన్నాం కదా.. మా మీద సెటైర్లు వేసుకోండి. మేము రెడీ. అతనిపై సెటైర్లు ఆపండి. ఒక చిన్న లైన్ మిస్ అవుతున్నాం. క్రిటిసిజమ్‌కి, ట్రోలింగ్‌కు తేడా తెలియకుండా పోతుంది. విమర్శ వేరు.. ఎద్దేవా, ఎగతాళి వేరు. ఎవరో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారంటే అర్థం ఉంది. మన రివ్యూస్ కూడా ట్రోల్ చేసే విధంగా ఉన్నందుకు బాధేస్తుంది. నాలుగు సంవత్సరాల నుండి సినిమా లేదు.. నిర్మాత ఇంట్లో కూర్చుని తెల్లవార్లు మద్యం తాగాడు ఓ డైరెక్టర్.. ఇతను పవన్ కళ్యాణ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టాడు అంటే.. ఇంకెవరు? మొత్తం రాసే ధైర్యం ఉండదు.. ఒక షాడో ఇమేజ్ పెడతారు. రా.. దమ్ముంటే నా ఫొటో వేసి.. హరీష్ శంకర్ తెల్లవార్లు తాగాడు అని రాయ్. నీ కౌంటర్‌కి నేను కౌంటర్ వేస్తాను. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు ముందు గ్యాప్ వచ్చింది అంటుంటాడు. నేనిప్పుడు రెండు సినిమాలు చేస్తున్నా. 'ఉస్తాద్ భగత్ సింగ్', 'మిస్టర్ బచ్చన్'. అతి త్వరలో పెద్ద హీరోలతో మరో రెండు సినిమాలు ప్రకటించబోతున్నా. ఇదేమన్నా ప్రొగ్రెస్ రిపోర్టా? మా నాన్నలాగా ఫీజ్ కట్టావా.. నేను ఏం చేస్తున్నానో నీకు చూపించడానికి?. నాలుగు కాకపోతే ఐదేళ్లు కుదరదు. నీకు ప్రాబ్లమ్ ఏంటి? నీ ఇంటికి వచ్చి ఏమైనా అడుగుతున్నానా? నా రెంట్ కట్టండని. ట్రోలింగ్ మాకేం కొత్తకాదు. మేము సినిమా రంగంలోకి అడుగుపెట్టేటప్పుడే.. మా అమ్మనాన్నలే మాపై మొదట ట్రోల్ చేశారు. సినిమా పుట్టాకే వెబ్‌సైట్స్ పుట్టాయ్. వెబ్‌సైట్స్ పుట్టాక సినిమా పుట్టలేదు. అన్నిటికి తెగించి.. ఎన్నో సౌకర్యాలు, సుఖాలు త్యజించి ఇక్కడకొచ్చి నిలబడ్డాం. అందరినీ అనడం లేదు. మళ్లీ అందరూ భుజాలు తడుముకోకండి. అని హరీష్ శంకర్ సీరియస్ అయ్యారు.

# షీనాబోరా హత్య కేసు

## నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ


2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యుమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.

# మళ్లీ మేకప్ వేసుకోనున్న సమంత



మయోసైటిస్ అనారోగ్య కారణంతో సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అగ్ర కథానాయిక సమంత మళ్లీ చురకుగా నటనకు రాబోతోంది . తను అంగీకరించిన చిత్రాలు, సిరీస్‌లు పూర్తి చేసి ప్రస్తుతం రెస్ట్‌లో ఉంది. ఈ గ్యాప్‌లో విదేశాల్లో చికిత్స పొందింది సామ్. తాజాగా సమంత నుంచి అభిమానులకు తీపి కబురు అందింది. సమంత బ్యాక్ టు వర్క్ అని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. త్వరలో మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు అభిమానులకు తీపి కబురు వినిపించింది. గతేడాది 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన సమంత 'సిటాడెల్' చిత్రీకరణ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకుంది. తాజాగా సినిమా చిత్రీకరణను మొదలు పెడుతున్నట్లు తెలుపుతూ ఇన్స్టా వేదికగా ఓ 'ఇప్పటికే చాలా మంది ఎప్పుడు షూటింగ్ సెట్‌లో కనిపిస్తారని అడుగుతున్నారు. ఇప్పుడు ఆ టైమ్ రానే వచ్చింది. 'నేను త్వరలో మళ్లీ నా పనిని ప్రారంభించబోతున్నాను. కొన్ని రోజులుగా నేను ఒక నిరుద్యోగిగా ఖాళీగా ఉన్నాను. ఇటీవల నేనునా స్నేహితులు కలిసి హెల్త్ పాడ్‌కాస్ట్‌పై ఓ కార్యక్రమం చేశాం. త్వరలో దాన్ని విడుదల చేస్తాం' అని చెప్పారు సమంత. అయితే సమంత తదుపరి చిత్రాలు ఏంటనే విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. తను నటించిన సిటాడెల్ సిరీస్ విడుదలకు సిద్ధమవుతోంది. రాజ్ అండ్ డీకే ఈ సిరీస్‌కు దర్శకులు.



# విశ్వంభర కోసం రామోజీలో సెట్

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది.

ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కల్తీ మాయలో వంటనూనెలు

- వంటనూనె కల్తీపై స్పందన లేని అధికార యంత్రాంగం
- జాడే లేని పర్యవేక్షణ సిబ్బంది, అధికారులు
- జంతు కళేబరాలతో వంట నూనె తయారీ
- కల్తీ వంటనూనెతో పెరుగుతున్న క్యాన్సర్ రోగులు
- నగర, గ్రామీణ ప్రాంతాలే టార్గెట్ గా వ్యాపారుల దృష్టి
- ఆకర్షనీయమైన ప్యాకులతో జనాలు గాలం
- తప్పుడు ప్రకటనలతో ప్రజల నిలువు దోపిడి
- ధర తక్కువ అని కల్తీనూనెల వైపు మొగ్గు చూపు
- కర్రీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు, హొటలలలో జోరుగా కల్తీ నూనె వినియోగం
- కల్తీవంటనూనెల విక్రయాలను వెంటనే నిషేదించి కఠిన చర్యలు చేపట్టాలి
- ప్రజా ఆరోగ్యం పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించిన





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ వంటనూనె వ్యాపారం జోరుగా సాగుతోంది. వంట నూనెను కల్తీ చేసి మార్కెట్‌లో యదేచ్ఛగా విక్రయిస్తున్న వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఐఎస్ఐ మార్క్ లేకుండానే స్థానికంగా వివిధ వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన కల్తీ నూనెను మార్కెట్లో డిమాండ్ ఉన్న బ్రాండ్ల పేరిట విక్రయిస్తున్నారు. బ్రాండెడ్ లోగోతో గుర్తించలేనంతగా మార్చి విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుచున్నారు. అలాగే గ్రామీణ ప్రాంత మార్కెట్లపై, టిఫిన్ సెంటర్లు కర్రీ పాయింట్లు హొటళ్ల పై వ్యాపారులు దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దీనికి తోడు ప్రతి ఐదు లీటర్ల క్యాన్‌కు అదనంగా పలు ఆఫర్లు ప్రకటించి వినియోగదారులకు కల్తీ వంట నూనెను అంటగడుతున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి తాత్కాలికంగా నివసించే కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాలలో తక్కువ ధరలో ఆకర్షణీయమైన ప్యాకెట్లతో కల్తీ నూనెను మార్కెట్ లో అందుభాటులో ఉంచగా వాటికి ప్రజలు ఆకర్షితులై కొనుగోలు చేస్తు తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారు.

### తూకంలో భారీ మోసలు..

మంచినూనె డబ్బాలు, ప్యాకెట్ల తూనికల్లో భారీ తేడాలతో వినియోగదారులను వ్యాపారులు మోసం చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి లీటర్ వంటనూనె ప్యాకెట్లలో వంద మిల్లీ లీటర్ నూనె తక్కువగా ఉంటుందని ఆరోపణలు వస్తున్నను తూనికల కొలతల శాఖ అధికారులలో ఏమాత్రం చలనం లేదు. అసలు ఈ తూనికల కొలతల శాఖ అధికారులు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో తెలియదు. వాళ్ళ ఫోన్ నెంబర్లు ఎవరికీ తెలియదు. అసలు అధికారులు డ్యూటీ చేస్తున్నారో లేదో కూడా పత్త ఉండదు. కల్తీ వంటనూనె తూకంలో జరిగే మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

### కల్తీ నూనెలతో ఫాస్ట్‌గా పెరుగుతున్న కేన్సర్..

కల్తీ నూనెలతో గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. జంతు కళేబరాలతో ఆయిల్ తయారు కావడంతో కేన్సర్ సోకే ప్రమాదం పొంచి ఉంది.

ఈ నూనెలో అధిక శాతం విష పదార్థాలు ఉండడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయని అదేవిధంగా కల్తీ నూనెల వల్ల ఉదరకోశ సమస్యలు, క్యాన్సర్లు త్వరగా వస్తాయని ఇటీవల క్యాన్సర్ రోగుల శాతం పెరగడానికి ముఖ్య కారణం ఈ కల్తీ నూనెలు కూడా కారణమని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఐఎస్ఐ మార్కు ఉన్న నూనెలనే వాడాలని వైద్యులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

### క్రిమినల్ కేసులు పెట్టాలి, జైలుకు పంపాలి

ఆహార పదార్థాలను కల్తీ చేసి విక్రయిస్తున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు కఠినమైన శిక్షలు వేసి జైల్లో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.బ్రాండెడ్ కంపెనీల పేరుతో కల్తీ నూనెలు విక్రయిస్తే కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ నూనెల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, కల్తీ నూనెలు విక్రయిస్తే క్రిమినల్ కేసులతో పాటు భారీ జరిమానా విధించి జైలుకు పంపాలని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని తెలంగాణ ప్రజలు కోరుచున్నారు.

# ఎంపీ ఎలక్షన్ తర్వాత బీఆర్ఎస్ ఖాళీ.?

- తిన్నింటి వాసాలను లెక్కపెట్టేందుకు రెడీ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు
- అధికారం ఎక్కడ ఉంటే అక్కడనేనా వీళ్ళు ఉండేది
- ప్రజా శ్రేయస్సు అభివృద్ధి కంటే స్వార్థానికే ప్రాధాన్యతనిస్తున్న నేతలు
- నమ్మిన వారికి పదవులు ఇస్తే అధికారంలో లేకపోతే పార్టీ వీడడమేనా వీరి పని
- అవినీతి అక్రమాలు చేసి కేసులకు భయపడి పార్టీని వీడుతున్నారా.?
- కేటీఆర్ నమ్మిన బంటులు రేవంత్ రెడ్డిని కలవడం వెనుక ఆంతర్యం ఏమిటి.?




**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి కెసిఆర్, కేటీఆర్ కు నమ్మిన బంటుగా పేరు తెచ్చుకున్న గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీ మారుతారా.? లేక తనపై ఉన్న కేసులను చూసి చూడనట్టు వదిలేయాలని కలవడానికి వెళ్ళాడా.? బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసిజుద్దీన్ అధికారం ఎటువంటి నేను అంటు వైపే ఉంటాను అన్నట్లుగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నట్టు వార్తలు వినిపించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బొంతు రామ్మోహన్ కలవడం బీఆర్ఎస్ పార్టీలో చర్చనీయంగా మారింది అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేటర్లుగా ఎమ్మెల్యేలుగా పార్లమెంటు సభ్యులుగా మరెన్నో పదవులు తమకు కావలసిన వారికి కట్టబెట్టిన కేటీఆర్ ని కాదని పార్టీని వదిలి వేయడానికి గ్రేటర్ హైదరాబాద్ లో చాలామంది కార్పొరేటర్లు రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఇలాగే పార్టీని వీడి నాయకులు వెళితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగలడం ఖాయమని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనంగా ఉంటే పార్టీ పరిస్థితి ఏమిటని, కేసీఆర్ అధికారంలో లేకపోయేసరికి తాను మౌనంగా ఉండడంతో పార్టీలోని కొంతమంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలవడం పార్టీలోని కార్యకర్తలు అభిమానులు పార్టీలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ఇప్పుడు పార్టీని వీడుతున్న నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పాలని చర్చించుకోవడం జరుగుతుంది. పార్టీలోని చాలామంది నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కూడా తమకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా పార్టీని నమ్ముకుని ఉన్నామని అధికారంలో లేకపోయేసరికి పార్టీలో పదవులు అనుభవించిన నాయకులు వేరే పార్టీలోకి పోతుంటే పార్టీలోని సీనియర్ నాయకులు వారికి నిలపలేక పోవడం చూస్తుంటే పార్టీ కంటే పార్టీ పదవులు అధికారం ముఖ్యమని కొంతమంది స్వార్థ నాయకులు భావిస్తున్నారని అలాంటి వారికి బుద్ధి చెప్పడం ఖాయమని పార్టీ పుట్టినప్పటి నుంచి ఎంతోమంది నాయకులు పార్టీని నమ్ముకుని ఉన్నారని అలాంటి వారికి పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా న్యాయం చేసినా చేయకపోయినా పార్టీని నమ్ముకుని ఉంటాం అంటున్నారు. కానీ కొంతమంది పార్టీ ద్రోహులు పదవులు అనుభవించి అధికారంలో పార్టీ లేకపోయేసరికి అధికార పార్టీలో చేరుతున్నారంటే తిన్నింటి వాసాలు లెక్క పెట్టడం వీరికి అలవాట అని చర్చించుకుంటున్నారు. కేటీఆర్ పార్టీలోని సీనియర్ నాయకులు పార్టీ దూరమవుతుంటే మౌనంగా ఉండడం వెనక ఆంతర్యం ఏమిటని అధికారం ఉన్నప్పుడు కేటీఆర్ ని నమ్ముకున్న వారికి పదవులు కట్టపెట్టారని అలాంటప్పుడు అధికారం దూరమయ్యేసరికి కేటీఆర్ ని ఒంటరి వారిని చేసి పార్టీని వదిలి అధికార పార్టీలోకి చేరాలను కోవడం ఎంతవరకు న్యాయమని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రాబోయే పార్లమెంట్ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయకపోతే పార్టీకి చాలా నష్టం ఖాయమని ఇలానే కేటీఆర్ కెసిఆర్ మౌనంగా ఉంటే చాలామంది తాజా మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ వీడుతారని పార్టీకి నష్టం వాటిల్లకముందే తగు చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు సూచిస్తున్నారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు విచారణ వాయిదా..!

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సిఫారసు చేస్తూ గవర్నర్‌కు నామినేట్ చేసింది. అయితే, ఆ ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించిన విషయం విధితమే. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయగా.. గవర్నర్ ఆమోదించారు. అయితే, దాసో శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణ ఇద్దరు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేశారంటూ గత ప్రభుత్వం ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించారు. అప్పటి ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వాదించారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ మరోసారి హైకోర్టు తలుపుతట్టారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా హైకోర్టులో సోమవారం వాదనలు కొనసాగాయి. కోదండరాం, అమీర్ అలీఖాన్ వాదనలు వినిపించగా.. హైకోర్టు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

## ఒకే గొడుగు కిందికి క్లైమేట్, విద్యా రంగాలు

- దుబాయ్ కేర్స్ సంస్థతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ
- విద్యా రంగంలో మార్పులకోసం కసరత్తు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును దుబాయ్ కేర్స్ సంస్థ సీఈఓ, వైస్ చైర్మన్ తారిఖ్ అల్ గర్గ్ సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. భారత విద్యా రంగానికి సంబంధించి కీలక చర్చలు జరిపారు. ప్రపంచ విద్యా వ్యవస్థ పురోగమనానికి తాము చేపడుతున్న చర్యల గురించి తారిఖ్ గర్గ్ రాష్ట్ర మంత్రికి వివరించారు. ఆయా దేశాల్లో విద్యాభివృద్ధి కోసం తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని, వివిధ దేశాల ప్రభుత్వాలతో భాగస్వామ్యమయ్యి పనిచేస్తున్నామని తెలియజేశారు.మొదటి దశలో భాగంగా భారత్ తో సహా 10 దేశాల్లో విద్యా రంగం వేగవంతంగా పురోగమించడం కోసం గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ యాక్సిలరేటర్ (జీఈఎస్ఈ)ను మొదలుపెట్టామని తారిఖ్ గర్గ్ వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి సాధికారత కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, కాప్28 క్లైమెట్ ఎజెండాలో విద్యా ప్రాముఖ్యతను కేంద్ర స్థానంలో చేర్పించామని, క్లైమెట్ మరియు విద్యా రంగాలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ొా%. విద్యా రంగం మార్పుల కోసం పనిచేస్తున్న దుబాయ్ కేర్స్ సంస్థ సీఈఓను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతల గురించి వివరించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తే ప్రభుత్వపరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఓమోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం పడిందని చెప్పారు. అదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో వర్షం పడిందని తెలిపారు. అందుకే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ఫిబ్రవరి 16 నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని అంచనా వేశారు. మరో వైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ డేటా ప్రకారం చాలా ప్రాంతాలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో 34 డిగ్రీల సెల్సియస్‌ను అధిగమించిన ఎండ ప్రభావితం చూపలేక పోయింది.

## రాజ్యాంగ ఉల్లంఘన కాదు

- డిప్యూటీ సీఎంల నియామకంపై సుప్రీం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రుల ను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విధానాన్ని అవలంబించడం రాజ్యాంగ ఉల్లంఘన కాదని స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎంల నియామకాన్ని సవాల్ చేస్తూ పబ్లిక్ పొలిటికల్ పార్టీ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వడం రాజ్యాంగంలోని నిబంధనను ఉల్లంఘించడమేనని, దీని ద్వారా రాష్ట్రాలు తప్పుడు ఉదాహరణగా నిలుస్తున్నాయని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై తాజాగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఇది రాజ్యాంగ విరుద్ధమేమీ కాదని వెల్లడించింది."పార్టీ లేదా సంకీర్ణ ప్రభుత్వంలోని సీనియర్ నాయకులకు కాస్త ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడానికి చాలా రాష్ట్రాలు ఉపముఖ్యమంత్రిని నియమించే పద్ధతిని అవలంబిస్తున్నాయి. అయితే, అది కేవలం ఒక పేరు మాత్రమే. డిప్యూటీ సీఎంగా ఎవర్నైనా నియమించినా వారు కేబినెట్ మంత్రి హొదాలోనే ఉంటారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వానికి ఉపముఖ్యమంత్రి మొట్టమొదటి, అత్యంత ముఖ్యమైన మంత్రిగా ఉంటారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు" అని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రికి సహాయ సహకారాలు అందించేందుకు, సీనియర్లకు తగిన ప్రాధాన్యం కల్పించేందుకు చాలా రాష్ట్రాలు డిప్యూటీ సీఎంలను నియమిస్తుంటాయి. కొన్ని రాష్ట్రాల్లో ఒకరి కంటే ఎక్కువ ఉపముఖ్యమంత్రులు ఉన్న సందర్భాలున్నాయి. అయితే, వారికి కేబినెట్ మంత్రి హొదాలోనే వేతనం, ఇతర సదుపాయాలు అందిస్తారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588